



## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 02, అక్టోబర్ 2024 | 16 పేజీలు


# ప్రకృతిని పరవసింపజేసే.. పూల పండుగ

## నేటి నుంచి బతుకమ్మ సంబరాలు



బతికించే అమ్మ.. బతుకునిచ్చే అమ్మ.. బతుకమ్మ. తెలంగాణ పడతులకు ఆరాధ్య దైవం బతుకమ్మ. పూల పండుగ బతుకమ్మ. అంతేకాదు ఆట పాట కోలాటాల పండుగ. అన్నిటికి మించి ఆడపిల్లల ఆటవిడుపు పండుగ. ఏడాది పొడవునా అత్తవారింట గడిపే ఆడపిల్లలను తప్పనిసరిగా

- ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభం
- ఊరూ వాడల్లో బతుకమ్మ ఉత్సవాలు

ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు నేటి నుంచి ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సర్వం సిద్ధమైంది. ప్రకృతిని పరవసింపజేసే పూలను కొలిచే సాంప్రదాయం ప్రపంచంలో మరెక్కడా లేకుండా తెలంగాణలో రంగురంగుల పూలతో బతుకమ్మలను ఆరాధించడం అనవాయితీ. బతుకమ్మ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు మహిళలు సంసిద్ధమయ్యారు. ఊరువాడ, వీధి వీధుల్లో బతుకమ్మ ఆట పాటలతో మారుమోగించనున్నారు.


2వ పేజీలో...


## సీఎంఆర్ రైస్ ధాన్యంలో.. రమాజ్యోతి రాజ్యాంగం

- జిల్లాలో ధాన్యం కేటాయింపుల్లో అగ్రభాగం ఆమె మిల్లుకే
- రైస్ తప్పించిన మిల్లుల్లో అత్యధిక భాగం ఈమె మిల్లులోనే
- ప్రభుత్వాన్ని మోసం చేసినట్టుగా కేసులు నమోదు
- అరెస్టుకు రంగం సిద్ధం చేసిన పోలీస్, విజిలెన్స్
- ప్రస్తుతం పరారీలో ఉందని పోలీసు శాఖ ప్రకటన





ఖమ్మం,ప్రభాతవార్త ప్రతినిధి : ఆమె కనుచూపుతో ఎంత పెద్ద వ్యవస్థనైనా శాసించగలదు. వచ్చింది ఏపీ నుండే అయినా తెలంగాణలో అత్యంత చైతన్యవంతమైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆమె చెప్పిందే శాసనం. ఖమ్మం నడిబొడ్డున సంతాన సాఫల్య కేంద్రం పేరుతో హాస్పిటల్ నడుపుతూ ప్రవృత్తిగా అత్యంత అధునాతనమైన రైస్ మిల్లులు నిర్వహిస్తుంటారు. అధికారంలో ఎవరున్నా.. ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరైనా ఇట్టే మాట కలుపుకుని చుట్టరికంతో వారికి దగ్గరౌతుంది. అంతేకాదు బంధుత్వాలను బాసటగా చేసుకుని ఎంచక్కా ఆమె వ్యాపార సామ్రాజ్యాన్ని తన సొంత రాజ్యాంగంలోని ప్రతి పేజిని తనకు ఇష్టం వచ్చినట్టు లిఖించుకుంటుంది. ఇవన్నీ ఆనవాళ్లు ఉన్న ఆ మహిళ ఎవరో ఇప్పటికే పాఠకులకు అర్ధమై ఉంటుంది. అవును ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఖమ్మంజిల్లాలో సీఎంఆర్ రైస్ దందాలో అత్యధికంగా ప్రభుత్వాన్ని మోసం చేసి సీఎంఆర్ ధాన్యాన్ని సుమారు రూ.8కోట్లకు పైగా విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించినట్టు టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ అధికారులు గుర్తించిన అతిపెద్ద కుంభకోణంలో ప్రధాన సూత్రదారిగా ఆమెపై కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అరెస్టు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగగా ఆమె ప్రస్తుతం పరారీలో ఉన్నట్టుగా పోలీసులు వెల్లడిస్తున్నారు.


2వ పేజీలో...


## ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు మృతి
- ఒకరికి తీవ్రమైన గాయాలు



కారేపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మద్యం సేవించి మత్తులో టూ వీలర్ వాహనదారులు ఎదురుగా మరో టూ వీలర్‌పై వస్తున్న దంపతులను ఢీ కొట్టిన ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం భాగ్యనగర్‌తండా పంచాయితీ పరిధిలోని బోట్రాసి కుంట వద్ద ఇల్లందు కారేపల్లి రహదారి మార్గంలో జరిగిన రోడ్డు


2 లో..


## సాగర్ కాల్వలో మునిగి ముగ్గురు గల్లంతు

- దానవాయిగూడెం సమీపంలో ఘటన
- మృతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు
- గాలింపులో ఒకరి మృతదేహం లభ్యం



క్రైం ఖమ్మం అక్టోబర్ 01, ప్రభాతవార్త

సాగర్ కాల్వలో మునిగి ముగ్గురు గల్లంతైన ఘటన ఖమ్మం పోలీస్


2 లో..

# నేటి నుంచి బతుకమ్మ సంబరాలు

(మొదటి పేజీ తరువాయి..)

పుట్టింటికి తీసుకొచ్చే పండుగ. ఊరు ఊరంతా ఒకేచోట కలుసుకుని సంబరంగా జరుపుకునే పండుగ.ప్రకృతి ఒడిలో విరివిగా పూసే తంగేడు, కట్ల, గన్నేరు, తామర, బీర సీతమ్మ జడకుచ్చులు, అడవి చామంతి, గోరింట, గుమ్మడి, కలువ.. వంటి పూలతో బతుకమ్మను తీర్చిదిద్దుతారు. బతుకమ్మ పుట్టుపూర్వోత్తరాలను తెలిపే అంశాలు బతుకమ్మ పాటలుగా తెలంగాణ మహిళల నోళ్లలో నడయాడుతూనే ఉన్నాయి. ఈ పాటలు,గాథలు బతుకమ్మను పార్వతి దేవిగా, లక్ష్మీదేవి అంశగా, పేరంటాలుగా, సాహస వనితగా ప్రకృతి ప్రతిరూపంగా, శ్రీ చక్ర శోభితగా ఈ గీతాలు అభివర్ణిస్తాయి, ఆరాధిస్తాయి.

### బతికించే అమ్మ బతుకమ్మ...

బతికించే అమ్మ కాబట్టి బతుకమ్మ అయిందని లేదా బ్రతికిన అమ్మ బతుకమ్మ అయ్యిందాని ఇతిహాసిక కథనం ."బతుకమ్మ " తెలంగాణ వ్యవహారికంలో బతుకమ్మగా మారింది.గౌరిదేవి మహిషాసురున్ని వధించి, అలసిపోయి ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నాడు స్పృహ కోల్పోతుంది. జనులు ఆమెను ప్రార్ధిస్తూ పాటల రూపంలో వేడుకుంటారు. ఆమె స్పృహ కోల్పైన 9రోజులు ఆమెను స్మరిస్తూ పండగ చేసుకోవటమే ఈ బతుకమ్మ అంతరార్ధమని భక్తులు విశ్వాసం.

### బతుకమ్మ పాటలు భక్తి పారవశ్యం...

ఈ బతుకమ్మ పాటలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. స్త్రీల అంతరంగంలో కదలాడే ఎన్నో భావాలకు ఈ పాటలు ప్రతీకలు. ఈ గీతాల్లో ఎన్నో ఆధ్యాత్మిక, సామాజిక,చారిత్రక,ధార్మిక అంశాలు దాగిఉన్నాయి. ముఖ్యంగా భక్తి పూర్వక భావనలకు, దేవత రూపాల ఆరాధనకు బతుకమ్మ పాటలు నిదర్శనలు. నేటికి లేకలేక పుట్టిన సంతానానికి గాని ఎక్కువ మంది పుట్టి చనిపోయి ఆ తర్వాత పుట్టే బిడ్డకు గాని చల్లగా బ్రతకాలని బతుకమ్మ అని పేరు పెట్టుకుంటారు.

### ఎంగిలిపూవు బతుకమ్మ ..

ఆశ్వయుజ పాడ్యమికి ముందు వచ్చేది పితృ అమావాస్య. ఆ రోజును 'పెత్రమావాస్య'గా ఆనాడు పేర్చే బతుకమ్మను ఎంగిలిపూవు బతుకమ్మగా పిలుస్తారు. ఏ పండగైనా చేయడానికి ముందు పెద్దలను తలచుకోవడం మన సంప్రదాయం. అందుకే పితృ అమావాస్య రోజున పెద్దలను తలుచుకుంటూ మంచి బతుకునివ్వమని వేడుకోవడంగా కూడా కొన్ని ప్రాంతాల్లో కథలుగా చెబుతారు. సాధారణంగా పండగల, వ్రతాలు, నోములలో శుచిశుభ్రతతో వంట చేసి, పూజానంతరం నైవేధ్యాన్ని దేవుడికి సమర్పించిన తర్వాత భోజనం చేస్తుంటారు. కాని పెత్రమావాస్య రోజు మాత్రం వంట వార్పు. పూజ, భోజనానంతరం నిమ్మళంగా బతుకమ్మను పేరుస్తారు. గౌరమ్మను చేసి పూజిస్తారు. ఎంగిలిపడ్డాక బతుకమ్మను పూజిస్తారు. కాబట్టి ఈ రోజు పేర్చే బతుకమ్మను 'ఎంగిలిపూవు బతుకమ్మ' అంటారు. దీనిని పెద్దదిగా పేరుస్తారు. ఆ తర్వాత తొమ్మిది రోజులు బతుకమ్మను సాధారణంగా పేరుస్తారు. ఆరవరోజు మాత్రం అరిష్టంగా భావించి ఆడడం మానివేస్తారు. బతుకమ్మను పేర్చి ఆడడంతో పాటు ఆట అనంతరం స్త్రీలు రకరకాల వాయినాలను ఇచ్చిపుచ్చుకుంటారు.

### పెద్దబతుకమ్మ.. సద్దుల బతుకమ్మ..

తొమ్మిదోరోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు. పండుగ సంబరం ఈ రోజు ఎక్కువగా ఉంటుంది. దసరా పండుగ ముందురోజు కావడం వల్ల సెలవులకు పండగకు చేరే కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు, అల్లుళ్లు, మనుమలు, మనుమరాళ్లు, అందరితో ఇండ్లు సందడిగా ఉంటాయి. ఈ రోజు ఎక్కువ పూలను సేకరించి పెద్ద బతుకమ్మను పేరుస్తారు. మడి కట్టుకొని వంటలు చేస్తారు. వేరుశెనగ, నువ్వులు,కొబ్బరి, పుట్నాలతో పొడులు చేసి అన్నంతో సద్దులు కలుపుతారు. కొన్ని

ప్రాంతాలలో బియ్యపు పిండి లేదా సజ్జపిండితో రొట్టెలు చేసి, బెల్లం లేదా పంచదారను వేడిగా ఉన్నప్పుడే రొట్టెలతో కలిపి దంచి ముద్దలు కడతారు. వాటిని 'మలిద' లు అంటారు. మలిద ముద్దలు, పులిహోర, పెరుగుసద్ది, పొడుల సద్దులతో కలిపి మొత్తం ఐదు లేక తొమ్మిది రకాల సద్దులు గౌరమ్మకు నైవేద్యం పెడతారు. అందుకే నవమినాటి బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు.

### బతుకమ్మను పేర్చే విధానం

ముత్యాలపూవు (సోంపూవు), గునుగుపూలను కట్టలుగా కట్టి వాటికి రంగులు అద్దుతారు.ఎర్ర తంగేడు,పచ్చ తంగేడులను సరిగా మడత వేసి పెడతారు. కట్ల,బంతి,చామంతి,మందార,జిల్లేడు,సీత జడకుచ్చులు,గోరింట పూలను తెస్తారు. బతుకమ్మను పేర్చడంలో తంగేడుకే ప్రథమస్థాన ం. ముందుగా ఇత్తడి పళ్ళెంలో గాని,వెదురు సిబ్బిలో గాని గుమ్మడి ఆకులు పరుస్తారు. బతుకమ్మ మధ్య భాగాన నింపడానికి తంగేడు ఆకు, పూల రెక్కలను చిలుకేసి చెట్టు ఆకులను సిద్ధం చేసుకుంటారు. పళ్లెంలో పరచిన గుమ్మడి ఆకుల మధ్య పూల రెక్కలు విడదీసి పరుస్తారు. పళ్లెం లోపలి అంచువెంట తంగేడు పూల వరసను ఆ పైన గునుగు,ఆ పైన సోంపూవు, మళ్లీ ఆ పైన తంగేడు, ఆ పైన బంతి.. ఇలా రంగు రంగు పూలను ఒకదానిపై మరొకదాన్ని వరుసగా పేరుస్తూ, మధ్యలో ఏర్పడిన ఖాళీ ప్రదేశాన్ని ఆకులతో నింపుతారు. వరుసల్లో రకరకాల రంగు పూలను పేర్చుతూ, బతుకమ్మను త్రికోణాకారంలో ఉన్న పూల గోపురం మాదిరిగా తయారుచేస్తారు.బతుకమ్మ శిఖర భాగంలో తంగేడు పూలు పరచి, ఆ పైన గుమ్మడి పువ్వును అందులో పసుపు గౌరమ్మను ఉంచుతారు.వత్తిపత్తిని (పత్తిని పొడవుగా చేసి, మధ్య మధ్య కుంకుమ అద్దుతారు) బతుకమ్మకు నాలుగు వైపులా అలంకరిస్తారు. బతుకమ్మను జంటగా పేర్చడం ఆచారం.వాటిల్లో పెద్దది తల్లి బతుకమ్మ. చిన్నది పిల్ల బతుకమ్మ.ఇలా పేర్చడంలో తల్లి పక్కనే పిల్ల ఉంటుందని,ఉండాలని కోరుకునే స్త్రీ హృదయానికి ఇది ప్రతీకగా నిలుస్తుంది.బతుకమ్మ ఆట, పాటల తర్వాత పడతులు పసుపు కుంకుమలు, వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. సల్లంగ సూడమ్మ బతుకమ్మ అంటూ.. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో బతుకమ్మ పండుగ జరుపుకుంటారు.అయితే జిల్లా జిల్లాకు పండుగ జరుపుకొనే విధానంలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. ఎంతో సంబరంగా ఆటపాటలతో జరుపుకున్న బతుకమ్మలను ఊరి చివర చెరువుల్లో, వాగుల్లో నిమజ్జనం చేస్తారు. పోయిరావమ్మా బతుకమ్మ.. మళ్లీ యేడుకు తిరిగి రావమ్మా! అంటూ పాటలు పాడి సాగనంపుతారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైనా బతుకమ్మ ఉత్స వాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆడపడుచులు ఎంతో సంప్రదాయ పద్దంగా బతుకమ్మ సంబరాలను జరుపుకుంటారు. దసరా సెలవులు కావడంతో మహిళలు పుట్టింటి పిల్లపాపలతో తమ సొంత ఊరికి చేరుకోని సంబరాల్లో పాల్గొంటారు. తన స్నేహితురాళ్ళును కలసుకొని అప్యాయతలను పంచుకుంటారు. ఎట్టణ దేవాలయాలు ,ప్రత్యేక కూడలిలో,వాడ,వాడల్లో జరిగే బతుకమ్మ సంబరాలలో పలుపంచుకుంటు తమ దైన బాణీలో బతుకమ్మ పాటలను ఆలపించి ఆటపాలతో వేడుకల్లో భాగస్వాములవుతారు..

# సీఎంఆర్ రైస్ ధాన్యంలో రమాజ్యోతి రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి..)

### - జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులతో కుమ్మక్కై-

ఖమ్మంజిల్లాలోని 2023-24 సీజన్‌కు సంబంధించి ఖరీఫ్ (వానాకాలం) సీజన్‌కు సంబంధించి జిల్లాలోని మొత్తం 66 రైస్ మిల్లులకు 1,20,533,280మెట్రిక్ టన్నుల ధాన్యం సరఫరా చేసిన సివిల్ సప్లయి అధికారులు ఆయా మిల్లుల నుండి 66శాతం బియ్యాన్ని వెనక్కి రాబట్టేలా 80,903,062 మెట్రిక్ టన్నుల సీఎంఆరన బియ్యాన్ని వెనక్కి తిరిగి ఇవ్వాల్సి ఉండగా నెలల తరబడి జిల్లా కలెక్టర్, సహా పౌర సరఫరాలశాఖలోని జిల్లా ఉన్నతాధికారులు పదే పదే చేసిన ఒత్తిడి మేరకు 58,097,570(72శాతమే) మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్‌ను ప్రభుత్వానికి ఇచ్చేశారు. కానీ ఎప్పుడో ఇవ్వాల్సిన 22,805,492 మెట్రిక్ టన్నుల బియ్యం నేటికి ప్రభుత్వానికి అందలేదు. ఈ క్రమంలో కంచె చేను మేసిన చందంగా తయారైంది. ఖమ్మం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల పనితీరు.ముడుపులకు అలవాటు పడిన ఆ శాఖ అధికారులు మిల్లర్లతో కలిసి ఏకంగా ప్రభుత్వాన్నే మాయ చేశారు.

### - సీఎంఆర్ రైస్‌లో విస్తుగొలుపుతున్న నాలుగు మిల్లుల తీరు -

ఒకటి కాదు,రెండు కాదు...ఏకంగా రూ.300కోట్లకు పైగా సీఎంఆర్ ధాన్యాన్ని మిల్లర్లు మాయంచేస్తే అందినకాడికి దండుకున్న ఘటనలో ముఖ్యంగా ఖమ్మంజిల్లాకు చెందిన నాలుగు మిల్లుల తీరు విజిలెన్స్ టాస్క్‌ఫోర్స్ అధికారులను విస్మయానికి గురిచేసింది.వాటిలో ముఖ్యంగా జిల్లాలో అత్యధికంగా సీఎంఆర్ ధాన్యాన్ని దక్కించుకున్న కొణిజర్ల మండలం లాలాపురం వద్ద ఎస్ఏఆర్ రైస్ ప్రొడక్ట్స్‌ను (బిలిఫ్ హాస్పిటల్ అధినేత్రి రమాజ్యోతికి చెందిన మిల్లు) 15,720.68 మెట్రిక్ టన్నుల ధాన్యం దక్కించుకుని ఎంచక్కా బియ్యం మర ఆడించి ప్రభుత్వానికి మాత్రం కేవలం 36శాతం మాత్రమే పంపిణీ చేసింది. ఈ ఒక్క మిల్లులోనే సుమారు రూ.80కోట్లకు పైగా సీఎంఆర్ రైస్ పక్కదారి పట్టినట్టు అధికారులు గుర్తించి రమాజ్యోతిపై కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ఆమె అరెస్టుకు రంగం సిద్ధం చేయగా ఆమె పరారీలో ఉన్నట్టుగా పోలీసు అధికారులు వెల్లడించడం గమనార్హం. ఎక్కడో అడవిలో ఉండే పెద్ద పెద్ద ఉగ్రవాదులను పట్టుకునే పోలీస్‌శాఖకు ఖమ్మం నడిబొడ్డున ఉన్న రమాజ్యోతి దొరకలేదని చెప్పడం విస్తుగొలుపుతోంది. ఆ మిల్లుతో పాటు నేలకొండపల్లి మండలానికి చెందిన రాయగూడెం గ్రామంలోని శ్రీవెంకటేశ్వర రైస్ మిల్లులోనూ 2,473.52 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా ఇప్పటి వరకు కేవలం 9శాతం మాత్రమే ప్రభుత్వానికి బియ్యం ఇచ్చారు. మిగతా 91శాతం బియ్యం అడ్రస్ లేవు.ఖమ్మం నగరం సమీపంలోని మంగళగూడెం వద్ద ఉన్న శ్రీ సత్యనారాయణ సిల్కిసార్‌టెక్స్‌కు 2,064.68 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం సరఫరా చేయగా ఈ మిల్లు నుండి గత చరిత్రలో ఎన్నడూ లేనంతగా కేవలం నామమాత్రంగా 4శాతం బియ్యం మాత్రమే అందజేసి ఏకంగా 96శాతం బియ్యం మాయం చేశారు. వేంసూరు మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన శ్రీధనలక్ష్మి రైస్,ఫ్లోర్ మిల్లుకు ప్రభుత్వం 262.64 మెట్రిక్ టన్నుల ధాన్యం సరఫరా చేయగా కేవలం 16శాతం మాత్రమే బియ్యం సరఫరా చేసి మిగతా 84శాతం బియ్యం ఎగొట్టారు.

### - పౌర సరఫరాల శాఖ అధికారుల అండతోనే అక్రమం -

కంచే చేను మేసినట్టుగా ప్రభుత్వంలో అత్యంత కీలక శాఖలో పనిచేసే అధికారులుగా ఉన్న సివిల్ సప్లయి అధికారులు కాసులకు కక్కుర్తిపడి చేసిన పాపం ఎన్నటికైనా బట్టబయలు అవుతుందన్నట్టు వారి అక్రమం ఎంతో కాలంసాగలేదు. మిల్లర్లతో కలిసి కోట్లలో లంచాలు మెక్కి ప్రభుత్వాన్ని మోసం చేసిన నేరంలో అధికారులదీ ప్రధాన పాత్రగానే ఉంది. అందుకే ప్రస్తుతం రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసేందుకు ఏ మాత్రం వెనుకాడొద్దని జిల్లా మంత్రి తుమ్మల సీరియస్‌గా ఆదేశాలు ఇవ్వడంతో నేడో రేపో మరిన్ని క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం అయింది. కాగా అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోకపోతే అవినీతికి మరింతగా ఊతమిచ్చినట్టు అవుతుందని జిల్లా ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా ఒకరికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామానికి చెందిన ఉండెం సూర్యనారాయణ, సుగుణ దంపతులు వారి పనుల రీత్యా ఇల్లందు వెళ్ళి టీఎస్ 04ఎక్స్5290హెచ్‌ఎఫ్ డీలక్స్‌ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న క్రమంలో సింగరేణి సోలార్ ప్లాంట్ నందఉ ఎలక్రికల్ ఇంజనీరుగా విధులు నిర్వహిసునతన్న శ్రీకాకుళం వాసి నకనక వెంకటేష్ (35) సంవత్సరాలు, ధరావత్ రాజు (28) సంవత్సరాలు కారేపల్లి నుండి టీఎస్ 04ఎప్‌సి2437గ్లామర్ బైక్ పై ఉన్నారు. ఈ క్రమంలో భాగ్యనగర్‌తండా బోడ్రాస్ కుంట సమీపంలో పరస్పరం డీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతి చెందిన గుట్ట కింద గుంపు గ్రామానికి చెందిన ఉండెం సూర్యనారాయణ (45) సంవత్సరాలు తాఫీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. భార్య సుగుణ కూలీ పనులు వెళ్ళేది. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు నవ్య(24), జ్ఞానేశ్వరి (20) తల్లిదండ్రులను ఇద్దరిని కోల్పోవడంతో పిల్లలు రోధిస్తున్న స్థానికులను కంటతడి పెట్టించింది. సింగరేణి సోలార్ ప్లాంట్ నందు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పనిచేస్తున్న నక్క వెంకటేశ్ (35) సంవత్సరాలు బైక్ డ్రైవింగ్ చేసూనత అతివేగంతో వాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందగా వెనుక కూర్చొని ఉన్న ఆలియాతండా గ్రామానికి చెందిన ధరావత్ రాజుకు బలమైన గాయాలు అవ్వగా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాగర్ కాల్వలో మునిగి ముగ్గురు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి..)

కమీషనరేట్ పరిధిలోని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్లోని దానావాయిగూడెం సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. సాగర్‌ప్రధాన కాల్వలో మునిగి గల్లంతైన వారిలో భరత్ అనే వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మిగతా ఇద్దరి మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన నలుగురు వ్యక్తులు ఖమ్మంలోని దానవాయిగూడెం బంధువుల ఇంటికి వెళ్లి అక్కడినుంచి తిరుగు ప్రయాణంలో వెళ్తున్నామని బందువులకు చెప్పారు. మార్గ మధ్యలో వారి స్నేహితుడు వెంకటేశ్వర్లు ఉదయం పూట నిద్ర లేచి చూసేసరికి నలుగురు వ్యక్తులు బందువుల ఇంట్లో కనిపించలేదు. సమీపంలోని సాగర్ కాల్వ వద్దకు వెళ్లి చూడగా కాల్వపై దుస్తులు కనిపించడంతో సదరు వెంకటేశ్వర్లు పోలీసులకు సమాచారం అందించారు. సాగర్ కాల్వలో గల్లంతైన వ్యక్తులు మణుగూరు మండలం శివలింగాపురం గ్రామానికి చెందిన చల్లా రమేష్, ప్రసాద్, భరత్‌గా గుర్తించారు. ఖమ్మం నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు సహకారంతో కాల్వలో గల్లంతైన మృతదాహాలను వెలికి తీసే ప్రయత్నింలో భరత్ మృతదేహం మాత్రమే దొరికింది రాత్రి పొద్దుపోవడంతో మిగిలిన ఇరువురు మృతదేహాల వెలికితీత కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ కాలవలో నీటి ప్రవాహంతో లభ్యం కావడానికి సమయం పట్టే అవకాశం ఉంది. ప్రమాద సమాచారం తెలుసుకున్న నగర ఏసీపీ ఎస్పీ రమణమూర్తి హుటాహుటీన దానావాయి గూడెం వద్ద సాగర్ కాలవలో గల్లతైన ప్రాంతాన్ని రాత్రి పొద్దుపోయినప్పటికీ అక్కడే మకాం వేసి పర్యవేక్షిస్తున్నారు. ఖానాపురం హవేలీ సీఐ ఆర్.భానుప్రకాశ్ తమ సిబ్బందితో వెళ్లి మిగిలిన ఇరువురి మృతదేహాలను బయటకు తీయడానికి గజ ఈతగాళ్లను రంగంలోకి దించినట్లు సమాచారం

### ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా

# అతి వృద్ధ విశ్రాంత పోలీసు అధికారులకు సన్మానం

*క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 01, ప్రభాతవార్త*

మంగళవారం ఖమ్మం కవిరాజ్‌నగర్‌లోని శ్రీ సాయిబాబా దేవాలయం పంక్షన్ హాల్‌లో విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో అతివృద్ధ విశ్రాంత పోలీసు అధికారులకు అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో సన్మానము జరిగింది. స్వాతంత్రానికి ముందు 1939-1945 మధ్య జన్మించిన 15 మంది విశ్రాంత పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించారు. శరత్ మాక్స్ విజన్ కంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి 200 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఇంటికి, మంచానికే పరిమితమైన వారిని





అసోసియేషన్ గుర్తించి వారికి సన్మానం చేయడం మంచి పరిణామంఅని ఇంకా కొంతకాలం వారి ఆయుష్షును పెంచినట్లు అయిందని అన్నారు. సన్మాన గ్రహీతలైన వృద్ధ విశ్రాంత పోలీస్ అధికారులు మాట్లాడుతూ తమ సహచరుల మధ్య ఘనంగా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని ఇది తమకెంతో ఉత్సాహాన్ని నింపిందని ఆనంద భాష్పాలు నింపుకున్నారు. సమాజానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. విశ్రాంత ఎస్ఐ మరియు ఎక్స్ ఎమ్మెల్యే ఎల్.రాములునాయక్ అసోసియేషన్ అభివృద్ధికి ఒన లక్ష రూపాయలు, పోలీస్ వెంకన్న 50 వేల రూపాయలు, కార్పొరేటర్ మందడపు మనోహర్‌రావు రెండు లక్షల విలువైన సామాగ్రిని ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎస్పీ, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు టి.జనార్ధన్, ఎస్వీ ప్రతాప్‌రెడ్డి, బిల్లా అశోక్‌కుమార్, ఆర్.సాయిబాబా, కె. నర్సయ్య, ఆకుల వెంకయ్య, కార్యనిర్వాహక సభ్యులు ఎస్.సంజీవరావు, కె.సోమయ్య, జయకర్‌బాబు లు పాల్గొన్నారు.

# సబ్ కోర్టు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా జడ్జి

*మధిర అక్టోబర్ 01, ప్రభాతవార్త :*

మధిరలో నూతనంగా మంజూరైన సబ్ కోర్టు ఏర్పాటుకు గాను చేపడుతున్న నూతన భవన ఏర్పాట్లను మంగళవారం జిల్లా జడ్జి రాజగోపాల్ పరిశీలించారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదురుగా ఉన్న రిక్రియేషన్ క్లబ్ కాంప్లెక్స్‌లో తాత్కాలింగా కోర్టు ఏర్పాటుకుగాను కొద్దిరోజుల క్రితం జిల్లా జడ్జి స్థానిక మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్‌రెడ్డితో కలిసి పరిశీలించి ఖరారు చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ భవనంలో కోర్టును ప్రారంభించేందుకుగాను అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించడంతోపాటు ప్రారంభానికి సంబంధించి ముహూర్తాన్ని ఖరారు చేసే విషయమై మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదులతో ఆయన చర్చించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జిలు జిల్లా జడ్జితో పాటు జిల్లా కలెక్టర్, ఇతర ప్రోటోకాల్ ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా ఉండనున్న నేపథ్యంలో



అవసరమైన చర్యలను తీసుకునే దిశగా బార్ సభ్యులకు సూచనలు ఇవ్వడం జరిగింది. మధిర సబ్‌కోర్టు ఏర్పాటు అంశం గడిచిన 20 ఏళ్లుగా ఎన్నికల హామీగా మధిర శాసనసభ్యులకు వాగ్దానపు అంశంగా కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు సబ్‌కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయడం పాటు మధిరలో శిథిలావస్థకు చేరిన కోర్టు భవనాన్ని పునర్నిర్మించేందుకుగాను రూ.24 కోట్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేస్తూ న్యాయశాఖ ద్వారా రాష్ట్రఅత్యున్నత న్యాయ స్థానానికి నివేదిక అందజేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ నూతన భవన నిర్మాణానికి గాను టెండరల్ల ప్రక్రియ రెండు మూడు రోజులలో ఖరారు కానుండగా, సబ్ కోర్టు ప్రారంభం రోజునే నూతన భవన నిర్మాణానికి కూడా భూమిపూజ చేసే ఉండే విధంగా షెడ్యూల్ను ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇదే అంశంపై జిల్లా జడ్జి రాజగోపాల్ ఆర్ అండ్ బి ఈఈ జి.తానేశ్వర్ తో చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మధిర జూనియర్ సివిల్ జడ్జి టి.కార్తీక్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు, న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, కట్ట పూర్ణచంద్రరావు, దిరిశాల జగన్ మోహన్‌రావు, చావలి రామరాజు, పల్లపోతు కృష్ణారావు తో పాటు పలువురు ఉన్నారు.

# గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్

*సత్తుపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో ఉంటూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా సహకరించాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్‌నాయకులు డా.మట్టా దయానంద్‌లు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పెనుబల్లి మండలానికి చెందినటువంటి అన్ని గ్రామ పంచాయతీ సెక్రటరీలతో మరియు ఎంపివోలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీలు గ్రామాల్లో ప్రజలకు నిత్యం ఎన్నో అవసరాలు ఉన్న దృష్ట్యా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కార్యదర్శి కీలక పాత్రదారులుగా ఉండాల్సి వుంటుందని ఆమె అన్నారు. ప్రజలకు గ్రామాల్లో సర్టిఫికెట్లు కోసంకానీ, వివిధ రకాల అవసరాల నిమిత్తం కార్యదర్శి వద్దకు వస్తుంటారని, తద్వారా ప్రజలకు అందుబాటులో ఉండి వారికి



కావాల్సిన పనులు సకాలంలో చేసి పెట్టాలని ఆమె సెక్రటరీలకు సూచించారు. పంచాయతీల్లో, నర్సరీల్లో పెంచి వాటి సంరక్షణ చేయాలని, అదే విధంగా త్రాగునీటి ట్యాంక్‌లు శుభ్రం చేయించాలని అన్నారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నటువంటి అభివృద్ధి పథకాలు వాటి విధి, విధానాలను ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే డా. రాఘమయి, డా. దయానంద్ విజయ్ కుమార్‌లు సెక్రటరీలకు సూచించారు. అదే విధంగా గ్రామాల్లో అవినీతి లేని పాలన ప్రజలకు అందించి గ్రామాల్లో సెక్రటరీలు మంచి పేరు తెచ్చుకోవాలని, ప్రభుత్వం తరపున సెక్రటరీలకు తమ వంతు పూర్తి సహాయ, సహకారాలందిస్తామని ఈ సందర్భంగా వారికి మామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి, కాంగ్రెస్ ప్రముఖులు వంకాయల పాటి వెంకయ్య, సీతారామారావు,పలువురు ప్రముఖులతో పాటు పెనుబల్లి మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా తరలిస్తున్న 5కేజీల గంజాయి పట్టివేత



*ముదిగొండ అక్టోబర్ 01, ప్రభాతవార్త :*

ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి జి.నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ముదిగొండ ఇండస్ట్రియల్ ఏరియాలో మంగళవారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి వద్ద సుమారు 5కేజీల 100 గ్రాముల ఎండు గంజాయిని పట్టకున్నారు. పట్టుబడిన వ్యక్తి పెద్దపల్లి జిల్లా పాలకుర్తికి చెందిన అడపా అరుణ్‌కుమార్‌గా వారు గుర్తించారు. ఎండు గంజాయిని ఆంధ్రప్రదేశ్‌లోని చెట్టి నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్నట్లు వారు చెప్పారు. పట్టుబడిన ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని, సదరు అడపా అరుణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడులలో నేలకొండపల్లి ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో కే.జగన్నాథరావు, పిఅండ్ఇఎస్ఐ టి.లత, సిబ్బంది పిహెచ్‌సి పి.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, లాలూ, రామారావు, హరీష్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

*పెనుబల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త*



మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామానికి చెందిన శీలం కృష్ణారెడ్డి ఆస్తి తగాదాల నేపథ్యంలో మన స్థాపానికి గురై సోమవారం రాత్రి గడ్డి మందు తాగాడు. పరిస్థితి విషమించి మంగళవారం మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్ని పెనుబల్లి వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం, వియం. బంజర్ పోలీస్‌లు దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### - కాపాడిన పోలీస్ సిబ్బంది

*క్రైం ఖమ్మం, అక్టోబర్ 01, ప్రభాతవార్త :*



వ్యక్తిగత కారణాలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి సంఘటనా వివరాలు ఇలా ఉన్నాయి. రాజీవ్ గృహకల్ప ప్రాంతానికి చెందిన ఉమేష్ మంగళవారం మున్నేరు వంతెన మీదనుంచి జల ప్రవాహంలోకి దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కరుణగిరి సమీపంలోని ఈ వంతెన పైనుంచి దూకిన వ్యక్తి ఈదుకుంటూ కాలుకుతగిన గాయాలతో బయటపడ్డాడు. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సమాచారం అందడంతో అక్కడకు చేరుకొని వంతెన కిందకు వెళ్లి గాయపడిన వ్యక్తిని ప్రాణాలతో కాపాడారు. ప్రథమ చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఉమేష్ ఓ హోటల్ లో వంట మాస్టర్ గా పనిచేస్తూ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.

**పాస్‌పోర్ట్ పోయినది**

నా పేరు కనకాల నిశాంత్, సన్నాఫ్ రామారావు. నేను ఖానాపురం హవేలీలోని బాలాజీనగర్, ఇంటి నెంబర్ 8-2-238/1 అద్దె ఇంట్లో ఉంటూ ఇటీవల ప్రశాంతినగర్ అద్దె ఇంట్లోకి మారాము. బాలాజీ నగర్ నుంచి ప్రశాంత్‌నగర్‌కు ఇంటి సామాన్లు షిప్టింగ్ చేస్తుండగా నా పాస్‌పోర్ట్ వెహికల్ ద్వారా ఎక్కడో పడిపోయింది. విదేశీ చదువుల కోసం ఈ పాస్‌పోర్ట్ నాకు అత్యవసరం. భారత ప్రభుత్వం ఇచ్చిన పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికితే నాకు అందజేయగలరు.

ఇట్లు

కనగాల నిశాంత్, ప్రశాంత్‌నగర్, ఖమ్మం, సెల్ : 9951297318




# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

**-క్రికెట్ టోర్నమెంట్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డా.తెల్లం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శరీర ధృడత్వాన్ని పెంపొందిస్తాయని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో ఉన్న క్రీడామైదానంలో దుమ్ముగూడెం టాలెంట్ క్రికెట్ లీగ్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని, ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా క్రీడాకారులు, క్రీడాస్పూర్తిని చాటాలని, దుమ్ముగూడెం మండలంలో డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం సంతోషదాయ కమని ఆయన అన్నారు. దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు మాట్లాడుతూ .. క్రీడలు కేరీర్ డెవెలప్‌మెంట్‌కు ఉపయోగపడతాయని, క్రీడాకారులు ఎంతోమంది క్రీడల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని దుమ్ముగూడెం మండల యువత కూడా క్రీడలు, విద్యలో



రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచి లక్ష్యాలను చేరుకోవాలని ఆయన యువతను పిలుపునిచ్చారు. అనంతరం క్రికెట్ మైదానంలోని బ్యాటింగ్, బౌలింగ్‌తో వారు క్రీడాకారులను అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం ఎస్సై గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమాచినేని వినీల్, లంకా శ్రీనివాసరావు, దర్శి సాంబశివరావు, పిలకా వెంకటరమణారెడ్డి, కుంజా శ్రీనివాసరావు, ఉబ్బా వేణు, సోడి చంటిబాబు, బాలాజీ, స్వామి, టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు రేసు శ్రీను, తెల్లం హరికృష్ణ, రఘు, రాము, సుమన్, హేమంత్, గౌరీ, పలువురు క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు ఘనసన్మానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని ఆల్‌పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు హాజరవ్వగా అతిథులుగా భద్రాచలం ప్రముఖ వైద్యుడు డా.ఎస్.ఎల్.కాంతారావు, డా.బి.సుబ్బారాజు, డా.ఈటె ఉదయ్, రోటరీ అధ్యక్షుడు దారా బాలాజీరావు హాజరై వయో వృద్ధులైన 16 మందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేసుల ప్రసాద్, డీ.కృష్ణమూర్తి, వై.మంగయ్య, సుబ్బయ్యచౌదరి, రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, దీకొండ వెంకటేశ్వర్లు, శివప్రసాద్, ఐవీ సత్యనారాయణ, వీ.బదరీనాథ్, ఆర్టీసీ నాయకులు ముత్తయ్య, డీఎస్‌ఎన్ రెడ్డి, రామచంద్రాచార్యులు, వంపన సత్యనారాయణ, చలవాది శ్రీనివాస్, ఐలయ్య, పొట్టా బత్తుల సత్యనారాయణ, రాజేశ్వరి, ఎం.ఏ.జానకమ్మ, సోంపాక సీత, టెలికం నాయకులు, పోస్టల్ డిపార్టుమెంట్, జీసీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయంలో బతుకమ్మ సంబురాలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*




తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా గుర్తించే బతుకమ్మ వేడుకను భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో మంగళవారం కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బుధవారంనుంచి పాఠశాలకు దసరా సెలవులు కావడంతో ముందుగానే చిన్నారులతో పాఠశాలయాజమాన్యం బతుకమ్మ సంబురాన్ని జరిపింది. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చుకుని ఆటపాటలతో అలరించారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం క్రాంతి విద్యాసంస్థల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బతుకమ్మ అంటే బతకనిచ్చే అమ్మ అని, ఈ సృష్టి ద్వారా ప్రసాదించబడిన ఘన జీవితం పంచభూతాలైన ప్రకృతి శక్తుల వల్ల కులమతాలకు అతీతంగా సాఫీగా సాగిపోతుందన్నారు. ప్రకృతిని శక్తిగా భావించి పూజిస్తామన్నారు. ఆ శక్తి స్వరూపమే బతుకమ్మ అని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఐ.హేమశిల్ప, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల భద్రాచలంను మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం అటానమస్ కమిటీ టీం సందర్శించి కళాశాలకు అటానమస్ హోదాను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జాన్‌మిల్టన్ మాట్లాడుతూ .. నాలుగు దశాబ్దాల పాటు గిరిజన ప్రాంతంలో సేవలందిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది, జాతీయ స్థాయిలో న్యాక్ బీ ప్లస్ ప్లస్ సాధించిన కళాశాల నేడు అటానమస్ హోదా లభించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థులు పాలిట వరంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థిని, విద్యార్థులు సంతోషాన్ని పంచుకున్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోట దేవదానం ప్రమాణస్వీకారం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*



భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోట దేవదానం మంగళవారం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేజిస్ట్రేట్ మీసాల వెంకటేశ్వరరావు పాల్గొనగా న్యాయవాది మాదిరెడ్డి రమణ అధ్యక్షత వహించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన కోట దేవదానంను సీనియర్ న్యాయవాది శ్రీమన్నారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కే.శ్రీమన్నారాయణ, రేపాక కృష్ణకుమారి, దన్నాల రాము, శర్మ, మోహన్‌కృష్ణ, పులుసు తరుణి, తాత లలిత, సింగం శ్రీధర్, సున్నం రమేష్, కుంచాల రమేష్, అరుణశ్రీ, రెహమత్, సాధనపల్లి సతీష్‌ను నియమించారు. సమావేశానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులురాలు ఎం.వీ.రమణ, ప్రధాన కార్యదర్శి పూసల శ్రీనివాసచారి, సంయుక్త కార్యదర్శి విద్యాధరి, కోశాధికారి బండారు రమేష్, సీనియర్ న్యాయవాదులు నందూరిశ్రీనివాస్‌రావు, కొడాలి శ్రీనివాసన్, మాజీ ప్రభుత్వలాయర్‌లు గుడపర్తి నాగరాజు, సాల్మాన్‌రాజ్, పడిసిరి శ్రీనివాస్, న్యాయవాది పామరాజు తిరుమలరావులు పాల్గొన్నారు.

## రక్తదానంతో పునఃర్జన్మను ప్రసాదించవచ్చు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

రక్తదానంతో పునఃర్జన్మను ప్రసాదించవచ్చునని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణ, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ ఉద్ఘాటించారు. మంగళవారం నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని బ్లడ్ బ్యాంకు నందు మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీసీతారామ ఆటో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రాయల శ్రీను, యూనియన్ సభ్యుల సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా 11 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో శ్రీసీతారామ ఆటో అసోసియేషన్ (రామాలయం అడ్డా) గౌరవ అధ్యక్షుడు రాయల శ్రీను, యూనియన్ సభ్యులు రఘు, భాను, నాగేశ్వరరావు, నరసింహారావు, సంతోష్, సాయికుమార్, ప్రవీణ్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు బూరం నవీన్‌కుమార్, కిషోర్, ప్రభుత్వ ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్‌లు శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల విధులపై ఆకట్టుకున్న డాక్యుమెంటరీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం గ్రామపంచాయతీల పరిధిలో రోజు పలు సవాళ్ల నడుమ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సాధక బాధలపై సోమవారం భద్రాచలం ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శనలు ఇచ్చారు. ఐటీసీ వావ్ (ఈ -శ్రీ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనను నిర్వాహకులు (ఐటీసీ వావ్) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పారిశుద్ధ్య కార్మికులు రోజు వారి ఇంటింటికి వెళ్ళి తడిపొడి చెత్త సేకరణ, ఆటోలు, ట్రాక్టర్‌లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించే విధానం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు పంచాయతీ సిబ్బంది మధ్య పలు చోట్ల వాగ్వివాదం జరగడం, అవి కాస్త అధికారుల వద్దకు చేరడం, అధికారులు ఇరువురికి సర్ది చెప్పడం, గ్రామపంచాయతీ సిబ్బంది పట్ల ఉన్న చిన్న చూపు ఇలా తదితర అంశాలపైవిద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు పలువురు అబ్బురపరిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన వాటిలో ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థినికి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, డా.స్పందన, ఐటీసీ వావ్ సంస్థ ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కో.ఆర్డినేటర్‌లు సౌజన్య, రాజేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రశేఖర్, సూపర్‌వైజర్‌లు, ఆటో డ్రైవర్‌లు, హెల్పర్‌లు, సీఆర్పీలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపు, ప్రణాళికలు తయారు చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2025 – 2026 ఆర్థిక సంవత్సరానికి ల్యాబర్ బడ్జెట్ తయారీ, పనుల గుర్తింపు ప్రణాళికల తయారీ నిర్వహించాలని దుమ్ముగూడెం మండల ఎంపీడీవో ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు దుమ్ముగూడెం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రజలందరి భాగస్వామ్యంతో 2025 – 2026 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి పనులు గుర్తింపు ప్రణాళికలుతయారు చేయాలని, అందుకు షెడ్యూల్ ఖరారు చేయడం జరిగిందని, ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ ప్రత్యేక అధికారులు ఆధ్వర్యంలో ప్రజల సమన్వయంతో సహజ వనరుల కమిటీ మేట్లు, కూలీలు, రైతుల సహకారంతో కూలీల బడ్జెట్ అంచనా పనులు గుర్తింపు గ్రామసభ ఆమోదంతో పనుల మంజూరు, ప్రతిపాదనలతో సమర్పించుటకు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆయన ఒక ప్రకటనలో సిబ్బందికి తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బలవన్మరణానికి పాల్పడ్డ యువ దంపతులు

**-సాయిరాం తండాలో విషాదఛాయలు**

**జూలూరుపాడు ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాయిరాం తండాకు చెందిన యువ దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. వివరాలిలా ఉన్నాయి సాయిరాం తండాకు చెందిన హలవత్ రత్నకుమార్, డిగ్రీ వరకు చదివాడు. 2016లో డిగ్రీ చదువుకొని బీఈడీ చేసిన పార్వతిఇతో వివాహమైంది. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న ఈ దంపతులు కొత్తగూడెంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. రత్న కుమార్ ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తుండగా పార్వతిఇ గృహిణిగా ఇంట్లో ఉంటుంది. ఈ క్రమంలో షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న రత్నకుమార్‌కు అదే షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. పరిచయమైన వ్యక్తి తన మిత్రుడు ఉద్యోగాలు ఇపిస్తాడంటూ మాయమాటలు చెప్పి వేరే వ్యక్తిని పరిచయడం చేశాడు. అతని మాటలు విన్న రత్నకుమార్ పార్వతి దంపతులు ఉద్యోగం కోసం 16 లక్షలు అతనికి ఇచ్చారు. ఆ తర్వాత డబ్బులు తీసుకున్న వ్యక్తిని సంప్రదించే ప్రయత్నం చేయగా ఫోను అందుబాటులో లేకుండా పోయింది, పరిచయం చేసిన మిత్రుడు కొద్ది రోజులుగా షాపింగ్ మాల్‌కు రావడం లేదు. దీంతో తాము మోసపోయామని మనస్తాపానికి గురైన రత్నకుమార్ సోమవారం కలుపు మందు సేవించాడు. అది గమనించిన భార్య పార్వతి కూడా నీవు లేని జీవితం నాకు వద్దు అంటూ ఆమె కూడా కలుపు మందు తాగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు కొత్తగూడెంలోని ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించారు. అక్కడ వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా ఇద్దరు మృతి



చెందారు. యువ దంపతుల మృతితో సాయిరాం తండాలు విషాదఛాయలు అలుముకున్నాయి.

***-ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి***

ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.16 లక్షలు తీసుకొని మోసం చేసి ముఖం దాటేసిన వ్యక్తిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పందా మండల కార్యదర్శి బానోధర్మ డిమాండ్ చేశారు. మోసపోయిన యువ దంపతులు మృతికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

**కొత్తగూడెం, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి ఆయా జిల్లా కలెక్టర్లను రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు, రెవెన్యూ వేణుగోపాల్, స్థానిక, సంస్థలు విద్యాచందనలతో కలిసి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హాజరయ్యారు.

ఈనెల 3వ తేదీ నుండి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం

పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామలో కుటుంబాల వివరాలు ఇంటింటికి తిరిగి సేకరించాలని దీనికి నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9వ తేదీ స్క్రూటినీ ఉంటుందని 10వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగామిగతా సర్వే



పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఏప జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్దంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు, వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్లలో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకొవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వివి. పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం కుటుంబ వివరాలను పక్కాగా సేకరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి 100% కుటుంబ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, దానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు జారీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అర్హులైన పేదలకు మాత్రమే లబ్ది చేకూరేలా జాబితా రూపొందించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో సన్న మరియు దొడ్డ ధాన్యం వేరువేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరులో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అదికారి రుక్మిణి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు తదితరలు పాల్గొన్నారు.

# పబ్లిక్ సెక్టార్‌కి సెలక్టయిన పవన్, మన్వితకు సన్మానం

**రుద్రంపూర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** ఈరోజు ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం లోకల్ ఇండియా బాడీ బిల్డింగ్ విభాగంలో యంఆర్ కోల్ ఇండియా గా 75 కేజీస్ కేటగిరిలో గోల్డ్ మరియు ఓవర్ చాంపియన్షిప్‌లో చాపింయన్ ఆఫ్ చాపియన్గా సెలక్ట్ అయిన యం. రామకృష్ణను జనరల్ కెప్టెన్ నాగా మోహన్ సమక్షంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని రామకృష్ణను అదేవిదంగా పబ్లిక్ సెక్టార్ కి సెలక్ట్ అయినటువంటి పి.పవన్ మరియు మన్వితలను సన్మానించారు. రజాక్ మాట్లాడుతూ సింగరేణికి మణిహారం ఇలాంటి అత్యుత్తమైనా క్రీడాకారులు ఉండడం సంతోషకరమని కోల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ సెలెక్ట్ అయిన వారిని, అభినందిస్తూ సింగరేణి యాజమాన్యం కూడా క్రీడాకారులను ప్రోత్సహించినట్లయితే మరిన్ని మోడల్స్



తీసుకొని వచ్చే అవకాశం ఉంటుందని, కొత్తగూడెం ఏరియాకి ప్రతి సంవత్సరం మోడల్స్ తీసుకొస్తున్న క్రీడాకారులు ఐఎన్‌టియుసి ప్రోత్సాహం అందిస్తుందని, క్రీడాకారులకు సంబంధించిన వివిధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ కెప్టెన్ నాగమోహన్, భీముడు, అనంతరామయ్య, యాకుబుద్దీన్, బాలు, సత్తార్ భాష, సంగారావు, రాజశేఖర్, కే.శ్రీనివాస్ రెడ్డి,గౌస్, కేఎల్ రెడ్డి, కాజా, పిట్ట శ్రీను, వి. అర్జున్, కాజా పాషా, గోవర్ధన్, లక్ష్మణ్, రాంబాబు, భాను కమల్, అమీర్ ఖాన్, రైమాన్, మల్లిఖార్జున్, టివి9 సత్యనారాయణ, తదితరులుపాల్గొన్నారు.



# నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఏఈఓలు

**కొత్తగూడెం, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేను, క్లస్టర్‌లోని ఒక ఎఇఒ 5-8 గ్రామాలు 6000 - 10000 ఎకరాలు చేయటం కష్టతరమైనది కావున ఇట్టి డిసియస్ కొరకు గ్రామ స్థాయిలో సహాయకులు నియమించాలని, దాని కొరకు కేంద్రం ఆర్థిక సాయాన్ని కూడా అందిస్తుంది కాబట్టి, అట్టి బడ్జెట్‌తో ప్రతి గ్రామానికి ఒక సహాయకుడిని నియమించడానికి వీలుపడుతుంది. కాబట్టి ప్రతి గ్రామానికి సహాయకుడిని నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు గారికి సమస్యలు విన్నవించినా, ఇంకా పరిష్కారం చూపకుండా ఎఇఓలపై డిసియస్ సర్వే కొరకు ఒత్తిడి తీసుకువస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఐకాస పిలుపు మేరకు ఈ రోజు భద్రాద్రి జిల్లా, జూలూరూపాడు మండలంలోని ఎఇఒలు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరవడం జరిగింది.

# ప్రాథమిక పాఠశాల మోకాళ్ల గుంపులో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కారేపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ః** సింగరేణి మండలం మోకాళ్ళ రామయ్య గుంపు ప్రాథమిక పాఠశాల యందు మంగళవారం విద్యార్థులు బతుకమ్మ ఆట అడారు. ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థులచే వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మను తయారు చేయించి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం దగ్గరలో ఉన్న చిన్న నీటి కాల్వలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాధమ్మ, అంగన్వాడి టీచర్ లీలావతి, మహిళా సంఘ నాయకురాలు రమణ, రోజా, రజిని, సుజాత, లక్ష్మీ, సమ్మక్క, విజయకుమారి, అనూష, యూత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మైనార్టీ నేత గౌసుద్దీన్ ఆర్థిక సహాయం

**కారేపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ః** మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన జంగా మధు కుటుంబానికి టీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నేత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కారేపల్లి గ్రామంలోని యాదవ బజజార్‌లో గొర్రెలే జీవనాధారంగా బ్రతుకుతున్న జంగా మధు కుటుంబానికి చెందిన సుమారు 15 నుంచి 20 గొర్రెలు రాత్రితి విధి కుక్కలు స్వేర విహారం చేయడం వల్ల కుక్కల దాడిలో మృతి చెందాయని సమాచారం తెలుసుకున్న స్దానిక టీఆర్ఎస్ జిలాన్ల మైనారిట్ట నాయకుడు షేక్ గౌసుద్దీన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వీది కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కలియుల్లాఖాన్, తుఫాకుల దుర్గ, జంగం నాగేశ్వరరావు, పొలిక కోటయ్య, రమేష్, సాయి, మధు, తదితరులు పాల్గొన్నారు.

# మొగరాలగుప్పలో బతుకమ్మ సంబరాలు





**ములకలపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మొగరాలగుప్ప పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం స్వరూప భవాని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బతుకమ్మతో విద్యార్థినిలు ఆడిపాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బ్రతుకమ్మ పండుల నిలబడుతుందని తీరొక్క పువ్వులతో బతుకమ్మ వేడుకలు కన్నుల పండువగా జరుపుకుంటున్నామని అన్నారు. పువ్వులను తీసుకువచ్చి చూడ చక్కని అందంగా పేర్చి బతుకమ్మను స్మరిస్తూ చిన్నారులు ఆట పాటలతో నృత్యాలు చేశారు. పేదల బతుకులు మార్చే ప్రశ్నించే తత్వంగా ఎదిగిన బతుకమ్మ స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో విద్యార్థినిలు ఆడిపాడటంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్, అంగన్‌వాడీ టీచర్‌లు రమాదేవి, వసంత, ఆయా, రాజమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వివేకనంద విద్యనికేతన్ స్కూల్‌లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను కన్నుల పండువగా నిర్వహించారు. కరస్పాండెంట్ సున్నం ప్రసాద్ పర్యవేక్షణలో వేడుకలు ఘనంగా జరిగాయి.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## మలుపులను పరిశీలించిన అధికారులు



**చంద్రుగొండ ప్రభాతవార్త:** మండలం గుండా విస్తరించి ఉన్న జాతీయ రహదారిపై మలుపులను(టర్నింగ్) అధికారులు మంగళవారం పరిశీలించారు. అయన్నపాలెం, తిప్పనపల్లి, మద్దుకూరు గ్రామాల్లోని మలుపుల వద్ద ఎక్కువశాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ గంజి స్వప్న, ఆర్అండ్‌బీ ఏఈ లఖన్ నాయక్‌తో కలిసి పరిశీలించారు. ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వారు సమీక్షించారు.

## ˇ గంజాయి అక్రమ రవాణా కేసులలో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి



**కొత్తగూడెం ప్రభాతవార్త:** మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న గంజాయి కేసుల గురించి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పెండింగ్‌లో ఉన్న గంజాయి అక్రమ రవాణా కేసుల ప్రస్తుత స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు సూచించారు. గౌరవ కోర్టు వారికి సరైన పత్రాలను సాక్ష్యాదారాలను సమర్పించి నిందితులకు కచ్చితంగా శిక్షపడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మత్తు పదార్థాలను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన టీజీఎన్ఏబీ వారి సలహాలు సూచనలతో ఎప్పటికప్పుడు జిల్లాలో నమోదైన గంజాయి కేసులలో పురోగతిని సాధించాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేసుకొని గంజాయి అక్రమ రవాణాను, గంజాయి సేవించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ మల్లయ్య స్వామి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

**కారేపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వడ్డే శాంతమ్మ (101) సోమవారం రాత్రి మృతి చెందారు. ఆమెకు 7గురడు కుమార్తెలు, 1 కుమారుడు, సంతానం... మనుమలు, మనువరాళ్ళు, ముని మనవలు, మునని మనవరాళ్ళు కలిపి 100మందికి పైగా కుటుంబ సభ్యులున్నారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. ఆమె కుమారుడు సీపీఐ మాస్‌లైన్ నేత వడ్డే వెంకటేశ్వర్లుకు సానుభూతి తెలిపారు.

## పారిశుద్ధ్య పనులపై ఆలసత్వం వద్దు



**కొత్తగూడెం ప్రభాతవార్త:** ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత కూడా ఒక భాగంగా చేసుకోవాలని సంస్థ చేస్తున్నప్పటికీ ఉద్యోగులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని కొత్తగూడెం ఏరియా ఎస్వోటూ జీఎం కోటిరెడ్డి అన్నారు. మంగళవారం ఏరియాలోని కాలనీలలో పర్యటించి పారిశుద్యపనులను పరిశీలించారు. పారిశుద్య విషయంలో అలసత్వం వహించవద్దని సూచించారు. నీటి నిల్లలు లేకుండా చూడాలని కాలువల్లో పేరుకుపోయిన షీల్టు ఎప్పటికప్పుడు తొలగించాలని, పిచ్చి మొక్కలను నిర్మూలించాలని, పలు సూచనలను, సలహాలను సివిల్ అధికారులకు సూచించారు. వీరి వెంట పర్సనల్మేనేజర్ శివకేషవరావు, ఎస్ఈ అచ్చుతరామయ్య, సూపర్వైజర్ కళ్యాణ్, ఎన్విరాల్మెంట్ మేనేజర్ తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**కొత్తగూడెం, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**



బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యలయము నందు కార్పొరేట్ పరిధిలోని వివిధ డిపార్ట్‌మెంట్‌ల నందు పనిచేసే మహిళా ఉద్యోగులకు మరియు ప్రకాశం స్టేడియం నందు సేవా సభ్యులకు బతుకమ్మ పండుగ నిర్వహించుటకు చేయవలసిన ఏర్పాట్ల గురించి ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్) వెల్పేర్ మరియు ఆర్‌సి గారి ఛాంబర్ నందు మహిళా ఉద్యోగులతో మరియు సింగరేణి సేవా సెక్రటరీ, సేవా కో ఆర్డినేటర్లతో డిజిఎం (పర్సనల్) వెల్ఫేర్ జి. రాజేంద్ర ప్రసాద్ గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్ తెలంగాణలో అతి పెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సింగరేణి ప్రధాన కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు, అదేవిధంగా కార్పొరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సభ్యులకు కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు బతుకమ్మ ప్రధాన వేడుకలు మరియు ఫ్యామిలీ డే నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ ప్రధాన వేడుకలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి. శ్రీనివాసరావు, డివై. మేనేజర్ (ఐటి) కిరణ్మయి, వెల్ఫేర్ పిఏ కే. వరప్రసాద్, మహిళా ఉద్యోగులు, సేవా సెక్రెటరీ శ్రీమతి కే.సుజాత మరియు సింగరేణి సేవా కో ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ మరియు సేవా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు. డిజి ఎం. పర్సనల్ వెల్ఫేర్

## మైలారం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**ఆళ్ళపల్లి అక్టోబర్01 ప్రభాతవార్త:** మండలకేంద్రంలో మైలారం ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జోగరాంబాబు ఆధ్వర్యంలో మంగ్లవారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘణంగా నిర్వహించారు.విధ్యార్డులు బతుకమ్మ పండుగ అనగానే ఉదయాన్నే లేసి విధ్యార్డులు కోత్త దూస్తులు దరించి రంగు రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఎంతో ఉత్సాహంతో పాఠశాలలకు బతుకమ్మలతో చేరురోకోని ఆనందోత్సవాలతో ఆటపాటలతో సాంస్కృతి సంప్రదాయాలతో బతుకమ్మ సంబరాలతో వైభంవంగా నిర్వహించారు.ఆనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగా ఆడబిడ్డలకు పెద్ద పండుగని ఈ బతుకమ్మ పండగ వస్తుందంటే ఆడబిడ్డలకు చెప్పలేని ఆనందం ఉంటుందని అమూల్యమైన సందేహం విధ్యార్డులకు తెలియజేశారు.ఈ బతుకమ్మ సంబరాలలో ఉపాధ్యాయులు అంగనవాడి టీచర్ పాల్గోని విధ్యార్డులతో మమేకమై ఆటపాటలలో పాల్గోని విధ్యార్డులకు ఆనంద సూర్తినందించారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి కుమార్ రాజ,భాయమ్మ పాల్గోన్నారు.

## ధర పెంపుతో హర్షం వ్యక్తం చేసిన పామాయిల్ రైతులు



**ములకలపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పామాయిల్ గెలల ధర పెరగడంతో ములకలపల్లి పామాయిల్ రైతులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని మూకమామిడి పామాయిల్ ఉత్పత్తిదారుల రైతు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రైతులు పర్వతనేని అమర్‌నాద్, చిలకపాటి జయచంద్రరావు, కరుటూరి కృష్ణ, కీసరి జైరెడ్డి, బింగి శేషగిరిరావులు మాట్లాడుతూ గత కొంతకాలంగా పామాయిల్ గెలల రేటు గణనీయంగా పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాల పాలౌతున్నారని గమనించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్రప్రసాద్ కేంత్ర మంత్రులను కలిసి రైతుల పరిస్థితి వివరించడంతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలతో టన్ను పామాయిల్ గెలల రేటు రూ.17,040కు చేరిందని అన్నారు. రేటు పెరగడానికి కృషి చేసిన మంత్రి తుమ్మలకు, ఆలపాటికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఇఓను సన్మానించిన ఉపాధ్యాయులు

**ములకలపల్లి, ప్రభాతవార్త:**



మండల విద్యాయశాఖ అధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన గొర్రె సత్యనారాయణను మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని పొగల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఇఓ సత్యనారాయణ సందర్శించారు. ఈ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎంఇను శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో కె సత్యనారాయణ, ద్మ, లక్ష్మిభవాని, సతీష్, కళావతి, రవి, బికారు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల దృష్టిని మళ్లించేందుకే

# జమిలీ ఎన్నికలు, హైడ్రా వివాదాలు

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం**

*బోనకల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

ప్రజా సమస్యల దృష్టిని మళ్లించేందుకే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జమిలీ ఎన్నికల విధానం, తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా వివాదాలను పాలకులు సృష్టిస్తున్నారని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు విమర్శించారు. మండల పరిధిలోని ఆళ్లపాడులో సిపిఎం ఆళ్లపాడు గ్రామశాఖ మహాసభ సిపిఎం సీనియర్ నాయకులు షేక్ ఉద్దండి సాహెబ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. తొలుత మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం సీనియర్ నాయకులు బండి నాగేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, మరికొందరి అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన



మహాసభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించవలసిన పాలకులు తమపై ప్రజల నుంచి వ్యతిరేకత ప్రారంభమైన సమయాల్లో ప్రజలకు అవసరం లేని ఇటువంటి సమస్యలను తెరపైకి తీసుకు వస్తారని, కానీ ప్రజలు మాత్రం అప్రమత్తంగా ఉండకపోతే వారి వలలో పడే ప్రమాదం ఉందని, ఆందోళన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీలకు ఒడుదుడుగులు సహజమని, కానీ భవిష్యత్తు మాత్రం కమ్యూనిజానిదేనన్నారు. బిజెపికి అధికారం తప్ప దేశం అభివృద్ధి పట్టదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అపుడే వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. హైడ్రా పేరుతో అక్రమ కట్టడాలను కూలుస్తూ చివరకు పేదలపై కూడా హైడ్రాను ప్రయోగిస్తుందన్నారు. దీనివల్ల పేదలు వీధిన పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఆచరణలోకి వచ్చే సరికి పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా బండి నాగేశ్వరరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చింతల చెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, కిలారి సురేష్, మర్రి తిరుపతిరావు, సిఐటియు నాయకులు బూర్గుల అప్పాచారి, నాయకులు పారా లక్ష్మినారాయణ, బోడేపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



*మధిరరూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:*

మధిర పట్టణంతోపాటు మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మధిరలోని



హరిజనవాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలురకాల పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మలాడారు. అలాగే మడుపల్లి హైస్కూల్లో కూడా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోట నర్సింహారావు, ఉపాధ్యాయునీలు సంధ్యాలక్ష్మీ, శ్రీదేవి, శైలజా, జ్యోతిర్మయి, సీత, సువర్ణ పాల్గొన్నారు.

## దేశంలో మహిళలపై దాడులు, వేధింపులు అరికట్టాలి : పద్మ






*చింతకాని, అక్టోబర్ 1,, ప్రభాతవార్త :*

దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మహిళలపై రోజురోజుకీ దాడులు వేధింపులు పెరిగిపోతున్నాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఇక్కడ ఐద్వా మండల మహాసభలో ఆమె మాట్లాడుతూ.... మహిళా శకినత తలుచుకుంటే సాధించలేనిది ఏంటో ఏమీ లేదన్నారు. మహిళలు దేశవ్యాప్తంగా నేడు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారన్నారు. సమాజం మహిళలను చులకన భావనగా చూస్తుందని దీనివలన వ్యవస్థకే ప్రమాదకరమన్నారు. మహిళలపై దాడులు, లైంగిక వేధింపులు జరిగిన సమయంలో పాలకులు స్పందిస్తున్నారని, ఆ తర్వాత మహిళల రక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ పరిపాలనలోకి వచ్చిన తర్వాత బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలకు భద్రత, గౌరవం లేకుండా పోయిందన్నారు. . దేశంలో అనేక రాష్ట్రాలలో చిన్నారులను సైతం లైంగిక వేధింపులకు గురిచేస్తూ హత్య చేస్తున్నారనని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా చట్టాలను కూడా పాలకులు సమర్ధవంతంగా అమలు చేయకపోవడం ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయంలో కూడా మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు పెరిగిపోవడం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళల పాత్ర లేకుండా ఏమి సాధించటం సాధ్యం కాదన్నారు. మహిళ లేకపోతే వ్యవస్థ లేదన్నారు. కానీ అంతటి ప్రాధాన్యత కలిగిన మహిళల పటన్ల సమాజంలో అనేక రకాలుగా వేధింపులు, ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మహిళా శక్తి తలచుకుంటటే సాధించలేనిది ఏమి లేదని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచరన్ల భారతి, జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ పేర్కొన్నారు. గుజరాత్ రాష్ట్రంలో నరేంద్రమోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హిందువులు, ముస్లింల మధ్య ఘర్షణలు సృష్టించి అతి దారుణంగా ముస్లీం మహిళలను హత్య చేశారన్నారు. అటువంటి వ్యకినత నేడు దేశ ప్రధాని కావటం దురదృష్టకరమన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిని పాలకులు చట్టపరంగా కఠిన శిక్షలు విధించకపోవడం వల్ల కొన్ని ప్రాంతాలలో తరచూ వేధింపులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. కేరళ ప్రభుత్వం మహిళా రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలు అమలు చేస్తుందన్నారు. మహిళా శక్తి పోరాటం చేసేనత విప్లవం తప్పకుండా వస్తుందన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ల అమలు చేయటం వల్లనే ఈ రోజు మహిళలు ప్రజా ప్రతతినిధులుగా పెద్ద సంఖ్యలో ఎన్నికవుతున్నారన్నారు. ఐద్వా రాష్ట్ర వ్యాప్తంగా మహిళల హక్కుల కోసం సుదీర్ఘకాలం నుంచి పోరాటం చేస్తుందన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయ రంగంలోనూ రాణించాలని, అప్పుడే మన హక్కులు మనకు దక్కుతాయన్నారు. మద్యం వలన అనేక కుటుంబాలు వీధిన పడి నిత్యం ఘర్షణ పడుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎన్నికల సమయంలఇచ్చిన హామీల అమలు కోసం కూడా మహిళలు పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా కంభం పద్మ, లోయ అనిత, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శిగా లోయ అనిత, అధ్యక్షురాలుగా కంభం పద్మనని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. వీరితో పాటు మరో 11మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో ఐద్వా రాష్ట్ర కమిటటీ సభ్యురాలు పయ్యావుల ప్రభావతి, వివిధ గ్రామాల నుంచిచి మహిళలు ఎపెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఎర్రుపాలెం విద్యార్థిని

*ఎర్రుపాలెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:*



గతనెల 30వతేదీన ఖమ్మంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ఎర్రుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ మారబత్తుల నాగేశ్వరరావు తెలిపారు. ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న గుంటి శైలజ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నవంబరు 6న యాదాద్రి జిల్లా భువనగిరిలో జరుగనున్నాయి. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శైలజను కోచ్ నాగేశ్వరరావుతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## డీఎస్సీలో ఇద్దరికి ఉద్యోగాలు

*ఎర్రుపాలెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:*





ఎర్రుపాలెం మండలానికి చెందిన ఇద్దరు డీఎస్సీ 2024లో ఉద్యోగాలు సాధించారు. ఖమ్మంజిల్లాలో డీఎస్సీ లో 2,71వ ర్యాంకులు సాధించారు. రేమిడిచర్ల గ్రామానికి చెందిన చెన్నంరాజు వీరభద్రరాజు ప్రైవేట్ టీచర్‌గా ఖమ్మంలో పనిచేస్తూ డీఎస్సీ 2024 జిల్లాలో రెండో ర్యాంకుతో టీచర్ కొలువును సాధించాడు. అలాగే రాజులదేవరపాడు గ్రామానికి చెందిన వివాహిత దుద్దుకూరు కృష్ణవేణి జిల్లాలో 71వ ర్యాంకు సాధించి ఎస్‌జీటీగా ఉద్యోగం సాధించారు. డీఎస్సీలో ఉద్యోగాలు సాధించటం పట్ల వీరభద్రరాజు, కృష్ణవేణిని మండల ప్రజలు అభినందించారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు



*మధిరరూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:*

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాస్థాయిలో జరిగిన క్రీడల్లో మధిర జోన్ బాలికల కబడ్డీ జూనియర్ టీం విన్నర్‌గా, సీనియర్ టీం రన్నర్‌గా సత్తా చాటుకుంది. మధిరలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినులు మధిర జోన్ తరపున కబడ్డీ బాలికల జూనియర్, సీనియర్ టీంలలో బిందు, శిరీషలు కెప్టెన్స్‌గా ప్రతిభ చాటడమేకాకుండా భవాని, నవ్య, శ్రావణి, మౌనికలు అత్యుత్తమ ప్రతిభ చాటుకున్నారు. భవిష్యత్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనపర్చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నందూరి విజయశ్రీ, వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కె.కృష్ణవేణి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జవ్వాజి నటరాజకుమారి, ఉపాధ్యాయులు జ్యోతి, నాగూర్‌వలి, శ్రీనివాసరావు, నర్సింహారావు, జీవన ప్రశాంతి, విజయలక్ష్మీ, శ్రీను, శంకర్‌రావు, రాజశేఖర్‌రావు, భట్టాచార్య, లాల్ అహ్మద్, శంషాద్‌బేగం, రాజ్యలక్ష్మీ, సమతలు అభినందించారు.

# ఇందిరా డెయిరీ పనుల్లో వేగం పెంచాలి

**మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌పై దృష్టి పెట్టాలి**

**ఉపాధిహామీ కింద అడిగిన వారందరికీ పని కల్పించాలి**

**అధికారులతో సమీక్ష నిర్వహించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**



**ఖమ్మం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
ఇందిరా డెయిరీ ఏర్పాటుకు సంబంధించి చర్యలు వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివో, ఎంపీవో, డిపిఎం, ఏపీఎం, పంచాయ తీరాజ్, విద్యుత్ అధికారులతో ఇందిరమ్మ డెయిరీ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ ఇందిరమ్మ డెయిరీకి సంబంధించి పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మధిర ఆసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాల్లో మిల్క్ చిల్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేసి, విజయ డెయిరీ వారిచే కావల్సిన పరికరాల సేకరణ పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతుకు సంబంధించి బ్యాంక్ ఖాతా నెంబర్ల సేకరణ జరగాలని, ఒక పుస్తకం అందించి లావాదేవిలన్నీ ఆపుస్తకంలో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ ఉద్యానవన శాఖలతో సమన్వయం చేసుకొని, డ్రిప్ తదితర పథకాల లబ్ధి పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్ల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. డిమాండ్ ఉండి, లాభదాయకంగా ఉన్న యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. మండల మహిళా సమావేశాలకు ఎంపిడివో, ఎంఇఓ, వైద్యాదికారి సిడిపిఓ తదితర మండల అధికారులు పాల్గొనాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నర్సరీలకు సంబంధించి ఆయా ప్రదేశాల్లో డిమాండ్ ఉన్న మొక్కల పెంపకం జరిగేలా చూడాలన్నారు. అవెన్యూ, హోమ్ స్టెడ్‌కు కొన్ని మొక్కలు ఉంచుకొని, మిగతావి ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా పెంచుతున్న మొక్కలు అందించేలా నర్సరీల్లో పెంచాలన్నారు. హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో న్యూట్రీ గార్డెన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. వ్యక్తిగత మరుగుదోడ్ల అవసరం ఉన్న చోట్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో, మార్కెట్ ప్రదేశాల్లో కమ్యూనిటీ టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. రెయిన్ వాటర్ హార్వేస్టింగ్ ప్రదేశాలు గుర్తించి ప్రణాళికబద్ధ చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి అడిగిన వారందరికీ పనులు కల్పించాలన్నారు. లేబర్ బడ్జెట్‌పై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర పర్యటనలో ఉపాధిహామీ పనుల తనిఖీలు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్‌శాఖ ఎస్ఇ సురేందర్, డిప్యూటీ సిఇఓ, నాగలక్ష్మి, పిఆర్ఇఇ వెంకట్‌రెడ్డి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఎంపిడివోలు, ఎంపీవోలు, డిపిఎంలు, ఏపిఎంలు, అధికారులు పాల్గొన్నారు.

## పోస్టల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాలలో తపాలా శాఖలో పనిచేసే సబ్ పోస్టాఫీసు సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలా శాఖ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి సిబ్బందిని ఆదేశించారు. భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం, చర్ల మండలాల పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన దుమ్ముగూడెం మండలంలోని పర్యటించి మారుమూల గ్రామమైన పెద్దకమలాపురం బ్రాంచ్ పోస్టాఫీసు కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.
అనంతరం దుమ్ముగూడెం పోస్టల్, సబ్ పోస్టాఫీసు నందు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.
అనంతరం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం పోస్టల్ నార్త్ డివిజన్ ఏఎస్‌పీ అశోక్‌కుమార్, మెయిల్ వర్సెస్ గోపాల్, సబ్ పోస్టుమాస్టర్ నరేంద్ర, ఎంపీ ఎస్.పూర్ణ పలువురు తపాలా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో హోరెత్తిన బతుకమ్మ సంబురం



**బతుకమ్మలను పేర్చి ఆటపాటల్లో విద్యార్థినీల హుషారు**

**పూజలు, చప్పట్లు, తాళాలు నృత్యాలతో బతుకమ్మ వేడుకలు**



**ఖమ్మం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబస్తున్న బతుకమ్మ సంబురాలు స్దానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం హోరెత్తాయి. పాఠశాల చిన్నారులు మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మలను శోభయ మానంగా పలు రకాల పూలతో పేర్చి బతుకమ్మ కు గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల మైదానంలో తాము రూపొందించిన బతుకమ్మలను ఉంచి వలయాకారంలో బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా చప్పట్లు తాళాలతో నృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఒక్కేసి పువ్వేసి చందమామ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పలు రకాల గేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. విద్యార్ధినీలు, మహిళా ఉపాధ్యాయునీలు పాఠశాల నుంచి బతుకమ్మలతో పాఠశాల మైదానం వరకు ప్రదరన్శనతో కనువిందు చేసి సంబురాలు నిర్వహించారు. పలు రకాల నైవేద్యాలను గౌరీ మాతకు నివేదన చేసి అనంతరం నైవేద్యాలను అందరికి పంచి ఆనందోత్సవాలతో బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పారు. అనంతరం బతుకమ్మలను నీళ్లలో నిమజ్జనం చేసే ప్రక్రియ ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తూ విశ్వవ్యాప్తంగా ప్రతిష్టను పెంచుతున్నాయ న్నారు. పుష్పాలనే భగవంతునిగా భావించి కొలిచే అరుదైన పర్వదినం బతుకమ్మ సంబరాల ద్వారా తొమ్మిదిరోజులు నిర్వహిస్తున్నామన్నారు. తొలి రోజు జరిపే ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకొని చివరి రోజున జరిపే సద్దుల బతుకమ్మ వేడుకల వరకు మహిళలంతా సమైక్యతను, అనుబంధాలను అప్యాయతను, ఆనందాలను పంచుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, విద్యార్ధుల తల్లులు పాల్గొన్నారు.

## చైతన్య టెక్నో స్కూల్ బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పిల్ల లందరూ సాంప్రదాయ దుస్తులను ధరించి చక్కగా పూలతోటి బతుకమ్మను పేర్చి అమ్మవారికి పూజ చేసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాటం వేస్తూ ఆనందంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ పండుగైన బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపేట శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఆకాడమీ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ నీరజ, డిఎన్‌రాము, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, పిపిటి కోఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇంచార్జి సుకన్య, పిపిటి ఇంచార్జి గీత,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వీరభద్రరావు దంపతులను సత్కరించిన సిపి

**క్రైం ఖమ్మం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



జిల్లా పోలీస్‌శాఖలో ఏఆర్ఎస్‌గా విధులు నిర్వహిస్తూ రిటైర్డ్ అయిన అల్లు వీరభద్రరావు, అల్లు విజయలక్ష్మి దంపతులను పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ మంగళవారం పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తించి పోలీస్‌శాఖకు వన్నె తెచ్చారని కొనియాడారు. పోలీస్ విధులలో అనేక ఆటుపోట్లు ఎదురవుతాయని వాటిని అధిగమించి ఇంతకాలం సేవలు అందించిన అల్లు వీరభద్రరావు సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు నరేష్‌కుమార్, ప్రసాదరావు, ఆర్ఐలు కామరాజు, సురేష్, వెంకటేశ్వర్లు, రఫీ, వెంకటేశ్వర్లుతో పాటు అల్లు వీరభద్రరావు కుమారుడు రణధీర్, కోడలు కావ్య, మనవడు తక్ష తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినిల విజయబావుట

**-ఐదుగురికి మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన వైనం**

**-అభినందించిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్**











**భద్రాచలం, ప్రభాతవార్త :**
సోమవారం జరిగిన నీట్ తొలి దశ కౌన్సిలింగ్‌లో భద్రాచలం గిరిజన గురుకులం కళాశాలలో చదివిన గిరిజన విద్యార్థినిలు ఐదుగురు ఎంబీబీఎస్ సీట్లు దక్కించుకుని విజయకేతనం ఎగురవేశారు. వీ.వీర కుమారి గవర్నమెంట్ మెడికల్ కళాశాల మహబూబ్ నగర్, కే.చైతన్య గద్వాల్ కళాశాలకు, పీ.గీతాంజలి గద్వాల్ కళాశాలకు, కే.సాత్విక డా.పట్నం మహేందర్‌రెడ్డి మెడికకల్ కళాశాల హైద్రాబాద్, ఈ.అమృతరాణి మహ్వేర్ వీవీటీ మెడికల్ కళాశాల హైద్రాబాద్‌లో సీట్లు సాధించినట్లు భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి వెల్లడించారు. వీరంతా 2023 -24 విద్యాసం వత్సరంలో భద్రాచలం గిరిజన గురుకులంలో ఇంటర్ దివ్తఈయ సంవత్సరం బైపీసీ కోర్సు పూర్తి చేశామని, హైద్రాబాద్‌లో గిరిజన గురుకులం నిర్వహి స్తున్నట్లు లాంగ్ టర్మ్ కోచింగ్ తర్ఫీదు పొందారని తెలిపారు. గిరిజన గురుకులాల సొసైటీ ఉన్నతా ధికారులు, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్, గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వ య అధికారి కే.నాగార్జునరావు ప్రోత్సాహం, కళాశాల స్టాఫ్ తర్ఫీదుతో విద్యా ర్థినిలు చక్కని ఎంబీబీఎస్ సీట్లు సాధించారని తెలిపారు. ఇదిలా ఉండగా రెండో విడతలో కూడా మరిన్ని ఎంబీబీఎస్ సీట్లు భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో చదివిన విద్యార్థినిలకు వచ్చే అవకాశం ఉంది.

# వయోవృద్ధులు తమ అనుభవాలను యువతరానికి అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**జిల్లా ఆసుపత్రిలో వయోవృద్ధులకు ప్రత్యేక విభాగం ఏర్పాటుకు చర్యలు**

**కలెక్టరేట్‌లో వృద్ధుల సహాయార్ధం అవసరమైన చర్యలు**

**అంతర్జాతీయ వయోవృద్ధులు, అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** వయోవృద్ధులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలని, యువత తమ ఇంట్లో ఉన్న వృద్ధులతో, పెద్దవాళ్లతో ఎల్లప్పుడూ మాట్లాడుతూ, వారి అనుభవాలను నేర్చుకోవాలని, నేటి సమాజం ఈ స్థాయికి చేరుకునేందుకు దోహదపడిన వారికి యువత ఎల్లప్పుడూ కృతజ్ఞతా పూర్వకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టిటిడిసి సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ, ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్, ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం కొంత నిలబడిందంటే దానికి కారణం నేటి వృద్ధులు, గత 40,50 సంవత్సరాలుగా చేసిన కృషి, వేసిన పునాది కారణమని అన్నారు. నేడు దేశం ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి ఈ స్థాయికి చేరుకోవడంలో భాగస్వామ్యం వహించిన వయోవృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వయో వృద్ధులతో నేటి యువత సమయం గడపాలని, మనతాత, అమ్మమ్మ, నానమ్మలతో గడిపే సమయం వల్ల మనకు మంచి పరిజ్ఞానం జీవిత అనుభవాలు వస్తాయని, వృద్ధులకు సైతం మనం గడిపే సమయం చాలా ఉత్సాహం, సంతోషం కల్గిస్తాయన్నారు. వయో వృద్ధులకు ఉన్న అనుభవాలను యువతరానికి అందించాలని కలెక్టర్ కోరారు. కుటుంబ బంధాలను బలోపేతం చేయడానికి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలలో వారానికి ఒకరోజు రెస్పెక్ట్ ఫర్ ఎల్డర్స్ రోజుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వయో వృద్ధులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక డాక్టర్లు, విభాగం కన్సల్టేషన్ సమయం ఏర్పాటు చేయబోతున్నామని, మరో 2వారాల్లో ప్రారంభిస్తామన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా అటెండర్, వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సీనియర్ సిటిజన్స్, తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాలని కలెక్టర్ అన్నారు. రాబోయే వారం దీనిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సీనియర్ సిటిజన్స్ చట్టం విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టంపై వచ్చే కేసులను ఎప్పటికప్పుడు సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి మాట్లాడుతూ గతంలో ఆడపిల్లలు విద్యకు దూరంగా ఉండేవారని, నేటి సమాజంలో మహిళలు, పీజి, డాక్టరేట్ వంటి ఉన్నత స్థాయి చదువులు చదువుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈ మార్పుకు కారణమైన మన పెద్దలకు, వృద్ధులకు ధన్యవాదాలు తెలపాలని అన్నారు. నేటి బాలికలు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై పోలీసులు రెవిన్యూశాఖ అధికారులకు సంయుక్తంగా అవగాహన కల్పిస్తామని, సీనియర్ సిటిజన్ కేసులు వచ్చినప్పుడు ఎలా డీల్ చేయాలి, ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సంవత్సరం లోపు కనీసం 50 మంది వృద్ధులకు ఉపయోగంగా ఆహ్లాదంగా ఉండే విధంగా ఓల్డేజ్ హోం నిర్మిస్తామన్నారు. అంతకు ముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసని మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ 10 మందిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధకారి కె.రాంగోపాల్‌రెడ్డి, జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు వి.చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, వయోవృద్ధులు, వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ యువజన ఉత్సవాలలో యస్‌బిఐటి విద్యార్థుల హవా

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా, జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో యస్‌బిఐటి విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో జాతీయ స్థాయి విజేతలుగా నిలిచారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని యస్‌బిఐటి విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాలను గెలుచుకోవడం ఎంతో హర్షనీయమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి మాట్లాడుతూ మా విద్యార్థుల ప్రాజెక్టులు సాంకేతికతను నవసమాజ శ్రేయస్సుకు వినియోగపడేలా రూపొందించడం గర్వనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్, వివిధ విభాగాల ధిపతులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ జి.ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, శ్రీనివాసరావు, అమిత్ బింధాజ్, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన అమ్మవారి విగ్రహాలు

**ఆకట్టుకుంటున్న ఆదిపరాశక్తి విగ్రహాలు**



**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** ఆదిపరాశక్తి, అమ్మలగన్న అమ్మ .. శరణన్న వారికి రక్షించి అభయమిచ్చే లోకపావని ఆ జగన్మాత శరన్న వరాత్రుల పూజలు అందుకున్నేందుకు అమ్మవారి విగ్రహలు ఖమ్మం నగరంలో కొలువు దీరాయి.దూద్‌పేట కళాకారులు ఎన్నో రోజులుగా తయారుచేసిన విగ్రహాలను ఇక్కడికి తీసుకోచ్చి విక్రయిస్తున్నారు. 5అడుగుల నుంచి 10 అడుగుల ఎత్తు గల విగ్రహాలను ఖమ్మం నాయుడుపేట సెంటర్‌లో ఉంచారు.దేవి శరన్నరాత్రుల ఉత్సవాలు నిర్వహించే భక్త బృందం విగ్రహలు కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు.నాలుగు చేతులు త్రిశూలంతో అమ్మవారు పులి వాహనం పై ఉన్న అద్భుతమైన విగ్రహలు ఆకట్టుకుంటున్నాయి.ఐదు వేల నుంచి 10వేలకు పైగా విగ్రహలు రేటు పలుకుతున్నాయి.భక్త బృందం తమ స్థాయిని బట్టి విగ్రహలను కొనుగోలు చేస్తున్నారు.గతంలో ఈ విగ్రహల కోసం పెద్ద పెద్ద పట్టణాల నుంచి తీసుకోని వచ్చే వారు .నేడు భక్తుల వద్దకే విగ్రహలు రావడంతో భక్త బృందాలకు ప్రయాసం తప్పింది.పట్టణాలతో పాటు పల్లెలో సహితం అమ్మవారి విగ్రహలను ప్రతిష్టించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నెల26 నుంచి దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఖమ్మ ం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దేవి నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ప్రారంభించనున్నారు. మండపాలను ముస్తాబుచేస్తున్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# జాతిపిత మహాత్మాగాంధీ జీవితం మనందరికీ స్ఫూర్తి - మాజీ ఎంపీ నామ



**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** జాతిపిత మహాత్మగాంధీ మనందరికీ స్ఫూర్తి అని బిఆర్‌ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. అక్టోబర్ 2 మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గాంధీ సత్యం, అహింస, సామరస్య విధానాలు మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. స్వరాజ్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం నేటి సమాజంలోనూ స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. గాంధీ మహాత్ముడు తన సిద్ధాంతాలతో బ్రిటిష్‌పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. దేశ ప్రజలను శాంతి, అహింస, సత్యాగ్రహం వైపు నడిపించి, మన దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధింపజేశారని, గుర్తు చేశారు. ప్రపంచ మానవాళికి అవసరమైన సిద్ధాంతాలను గాంధీజీ బోధించడమే కాకుండా ఆ బోధనలను స్వయంగా ఆచరించి చూపారన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ పోరాటం చేశారన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ గ్రామ స్వరాజ్యం సాధన కోసం నిరంతర కృషి చేసారని, పల్లెల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని గాంధీజీ కలలను కేసీఆర్ నిజంచేస్తూ పల్లె ప్రగతి వంటి పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా గ్రామీణ సమాజంలో స్వావలంబనను ప్రోత్సహిస్తూ, పల్లెల అభివృద్ధి ద్వారా గాంధీ ఆశయాలను సాకారం చేస్తూ, నాడ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలిపారని తెలిపారు. మహాత్మగాంధీ వారసత్వాన్ని గౌరవించడం మనందరి బాధ్యత అని, ఆయన చూపిన మార్గం, సమాజంలో ఆర్థిక, సామాజిక సమానత్వంకోసం నడిపిన ఉద్యమం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ గాంధీ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ, అహింస, శాంతి, సత్యం మార్గంలో మన ముందుకు సాగుదామని నామ పిలుపునిచ్చారు.

# భారతీయ జనతాపార్టీ సభ్యులుగా చేరి నరేంద్రమోడీకి మద్దతుగా నిలబడండి

**జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ ఎడ్ల అశోక్‌రెడ్డి**



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 1,ప్రభాతవార్త:** పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా నేలకొండపల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్ పాల్గొన్నారు. శక్తి కేంద్ర ఇంచార్జిలకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర నాయకులు ఆశోక్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో ప్రతి పోలింగ్ బూతుల్లో 200 సాధారణ సభ్యత్వాలు చేయాలని ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ దేశ రక్షణలో దేశాభివృద్ధిలో ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్నటువంటి కృషిని వివరిస్తూ అందర్నీ భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా పనిచేయాలని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మీరంతా ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా సభ్యత్వ కన్వీనర్ శ్యామ్ రాథోడ్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షరీపుద్దీన్, గోవిందరావు, సతీష్, నరేష్, గోపి కొంతమంది భారతీయ జనతా పార్టి మండల నాయకులు పాల్గొన్నారు.




# వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్‌బేగంకు సన్మానం

*అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా అశ్వాపురం మండలం జగ్గారం గ్రామంలోని ఆరీఫాఅండ్‌రోష్నీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు షహనాజ్‌బేగంను శాలువాతో ఘనంగా సన్మానించారు. వృద్ధాశ్రమం ఏర్పాటుచేసి నిరాదరణకు గురైన ఎంతోమంది పండుటాకుల్లాటి వృద్ధులను అక్కున చేర్చుకొని అన్నిరకాల సేవలు అందజేస్తున్నారంటూ షహనాజ్‌బేగంను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో లక్ష్మిప్రసన్న, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*




కాకతీయ యూనివర్సిటీ ఇంటర్‌కాలేజ్ టోర్నమెంట్ వాలీబాల్ పోటీల్లో మణుగూరు (మిట్టగూడెం) గురుకుల(బాలుర) డిగ్రీ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలవడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్ అన్నారు. కళాశాల ఆవరణలో మంగళవారం వాలీబాల్ జట్టు సభ్యులను ఆమె అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. ఐటీడీఏ పీవో, గురుకులం ఆర్‌సీవోల ప్రోత్సాహంతో మణుగూరు (మిట్టగూడెం) గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి పోటీల్లో విజయం సాధించి కళాశాలకు మంచిపేరు ప్రఖ్యాతులు తేవడం సంతోషంగా ఉందన్నారు. తొలుత విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.రవి, వ్యాయామ ఉపాధ్యాయులు రాకేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*



మణుగూరు మండల కేంద్రంలో మంగళవారం వ్యవసాయ విస్తీర్ణ అధికారుల జేఏసీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన డిజటల్‌క్రాప్‌సర్వే క్లస్టర్ మొత్తం ఒక ఏఈవో చేయడం కష్టతరమైందని, ఇందుకు నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపినట్లు మణుగూరు మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం లక్ష్మణరావు, హారిక తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి అవకతవకలపై సమగ్ర విచారణ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని స్త్రీనిధి అవకతవకలు, అవినీతి ఆరోపణలపై ఫిర్యాదుమేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మెప్మా, స్త్రీనిధి అధికారులు మంగళవారం సమగ్రవిచారణ నిర్వహించారు. ఇటీవల మణుగూరు మున్సిపాలిటీ వద్ద పోలమూరి శ్రీదేవి, రావుల కుమారస్వామి, మెప్మా సిబ్బందిపై పలు ఆరోపణలు చేస్తూ ధర్నా నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆదేశాలప్రకారం మెప్మా డీఎంసీ సీహెచ్.రాజేష్, స్త్రీనిధి రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంపంగి, చందన సమాఖ్యలలో అవకతవకలు, అవినీతి ఆరోపణలపై ఫిర్యాదుదారుల సమక్షంలో సమగ్రవిచారణ నిర్వహించారు. ఈ నివేధికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు, ఈ నివేధిక ఆధారంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఏడీఎంసీ, టీఎంసీ సమాఖ్య, ఓబీలు, స్త్రీనిధి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సలెంట్‌లో బతుకమ్మ సంబరాలు

**- ఆడిపాడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*



మణుగూరు మండల కేంద్రంలోని ఎక్సలెంట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మణుగూరు ఏరియా పైలెట్‌కాలనీ ఎక్సలెంట్ స్కూల్, సీటైప్ బంగ్లాస్ ఏరియా వద్దగల ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్‌లో బతుకమ్మలు పేర్చి విద్యార్థులు, ఉపాధ్యాయులు సంబరాలు నిర్వహించారు. అందరూ కలిసి బతుకమ్మల వద్ద ఆడిపాడారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్‌షరీఫ్, కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్ ఎండీ యాకూబ్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని ప్రతిఒక్కరు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గన్నారు.

## ఎంఇఓను కలిసిన ఆదివాసీ సంఘం నాయకులు

*పినపాక, అక్టోబర్ 01, ప్రభాతవార్త*



ఏజెన్సీ ప్రాంతంలో గల ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గొల ఆర్కెదొర, ఆదివాసీ ఐక్యవేదిక పినపాక మండల అధ్యక్షులు తోలెం శ్రీను, ఎంఇఓ కొమరం నాగయ్యను కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మండల నూతన విద్యాశాఖాధికారి కొమరం నాగయ్యను మర్యాద పూర్వకంగా కలిసి మండలంలో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు వివరించారు. అనంతరం ఎంఇఓను ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సోలం ఆశోక్, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలివేటి పవన్, ఉపాధ్యాయులు కేశవరావు, రవికుమార్, దుబ్బ ముకేష్, సాంబ, కొమరం అరుణ్‌బాబు, మూర్తి దొర (అడ్వకేట్), సనప భరత్, మడి సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ వారోత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*



మణు గూరు మండలం సమితిసింగారం సెక్టార్ కూనవరం ఎన్టీఆర్ నగర్ నందు ఐసీడీఎస్ ఆధ్వర్య ంలో మంగళవారం పోషణ వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హైమావతి, టీచర్ లీలావతి, విజయకుమారి, నాగమణి, వీరాకుమారి, ముంతాజ్, కుమారి, విజయలక్ష్మి, యశోద, ఆశావర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చాలి

**- సింగరేణిలో రాజకీయజోక్యం వద్దు**

**- సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*



సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గేట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ రికార్డు స్థాయిలో రూ.4,701 కోట్ల లాభాలు సాధించిందని, అయినప్పటికీ సంస్థ ఆర్థిక సంక్షోభంలో ఉందని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే అన్నారు. ఇప్పుడున్న రాష్ట్రప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తున్నట్లు అర్థమవుతుందని తమ విధానాలను మార్చుకోవాలని లేనిపక్షంలో గత ప్రభుత్వానికి జరిగిన గుణపాఠం కాంగ్రెస్‌ప్రభుత్వానికి జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం సింగరేణిలో రాజకీయజోక్యం లేకుండా చేయాలన్నారు. గెలిచిన సంఘం లాభాలవాటా విషయంలో కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. ఎన్నికల్లో చేసిన వాగ్ధానాలను గెలిచిన సంఘాలు నెరవేర్చాలన్నారు. ఈసమావేశంలో మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వి.వెంకటరత్నం, గద్దల శ్రీనివాస్, లక్ష్మణరావు, రామ్మూర్తి, విల్సన్, రాములు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు నిదర్శనం బతుకమ్మ

**- మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*

తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు నిదర్శనం బతుకమ్మ పండుగ అని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ప్రకృతితో ముడిపడిన పండుగ బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర పండుగ అని అన్నారు. తొలుత విద్యార్థులు బతుకమ్మలు పేర్చి వాటివాద్ద ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సింగిల్ యూస్ ప్లాస్టిక్‌తో పునర్వియోగంపై ప్రశంసా

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

స్వచ్ఛతహీ సేవలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.జమలారెడ్డి, సారపాక పంచాయతీ కార్యదర్శి కే.మహేష్, నాగినేనిప్రోలురెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి కే.బాలయ్యలను శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా కే.జమలారెడ్డి మాట్లాడుతూ .. స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా గత నెల 17వ తేదీ నుంచి ఈ నెల 2వ తేదీ వరకు బూర్గంపహాడ్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో వివిధ రకాల పారిశుధ్య కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పునర్వినియోగం, తగ్గింపు రీ సైకిల్ అనే నినాదంతో పర్యావరణ ఇటుకలను అన్ని గ్రామపంచాయతీల్లో తయారు చేశామన్నారు. దానిలో భాగంగా సారపాక గ్రామపంచాయతీల్లో తయారు చేశామన్నారు. దానిలో భాగంగా సారపాక గ్రామపంచాయతీకి మొదటి బహుమతి, నాగినేనిప్రోలురెడ్డిపాలెం, గ్రామపంచాయతీకు రెండవ బహుమతి లభించిందని, ఈ రెండు పంచాయతీల్లో ఎక్కువ మొత్తంలో పర్యావరణ ఇటుకలను తయారు చేయాలని తెలిపారు. మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక అధికారి జమలారెడ్డి, కార్యదర్శి భవాని ఆధ్వర్యంలో పర్యావరణ ఇటుకలతో మహత్మగాంధీ విగ్రహం చుట్టూ అలంకరించటంతో స్వయంగా కలెక్టర్ తన ట్విట్టర్‌లో పోస్టు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ మంగళవారం సన్మానించి, బహుమతులను అందించారని అన్నారు. మండల ప్రజలు అభినందించారు.

## ప్రతి పేదవానికి భరోసా కాంగ్రెస్ ప్రజాపాలన -ఎమ్మెల్యే పాయం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*

ప్రతి పేదవానికి భరోసా కాంగ్రెస్ ప్రజా పాలనని పినపాక నియోజకవర్గం శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పర్యటనలో భాగంగా మంగళవారం స్వాగతం పలికారు. ఉప్పుసాక గ్రామంలో సుమారు రూ.4,70వేలు విలువ గల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం రెండు కుటుంబాలను పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పినపాక పట్టీనగర్ గ్రామంలో రూ.5,20వేల విలువ గల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అంజనాపురం గ్రామంలో రూ.4,50వేల మొరంపల్లి బంజరా గ్రామంలో రూ.7,70,వేలు విలువ గల సీసీ రోడ్లను ప్రారంభించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఇటీవల భారీ వర్షాల వరదలు కారణంగా కృష్ణసాగర్ గ్రామంలో ఇటీవల వరదలకు కొట్టుకుపోయి మరణించిన పశువుల బాధిత రైతులు 17 మందికు రూ.15,39వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రజాపాలనలో నియోజకవర్గంలో ప్రతి పేదవాడిని ప్రభుత్వం తరుపున పథకాలు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. సమస్యలు ఏమైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానని జిల్లా మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి నియోజకవర్గ అభివృద్ధికి శ్రేయశక్తుల ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం తరుపున సాయం అందించటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సోంపల్లి గ్రామంలో రూ.5,15వేల నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. వేపలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన బస్‌షెల్డర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ˉ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో కార్యకర్తలకు భరోసా



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ పర్యటనలో భాగంగా హైద్రాబాద్ నిమ్స్ హస్పిటల్ నందు చికిత్స పొందుతున్న సారపాక గ్రామానికి చెందిన కేసుపాక కీర్తికు చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి ప్రతిపాదన పత్రం స్వయంగా అందించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎళ్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, యువజన నాయకులు భజన ప్రసాద్, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, కార్యకర్తలు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తాలిపేరు కాలువకు పూడిక తీత



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని రైతాంగానికి ఎంతో మేలు చేకూర్చే తాలిపేరు ఎడమ ప్రధాన కాలువ అంజిపాక గ్రామ సమీపంలో ఆర్.డీ 18 వైపు వచ్చే కాలువ పూడికతో నిండిపోవడంతో సాగునీరు అందక రైతాంగం నీటి ఎద్దడికి గురవుతున్నారు. దీనికి స్పందించిన యలమంచి సీతారామయ్య ట్రస్ట్ నిర్వహకులు యలమంచి శ్రీనుబాబు ఆధ్వర్యంలో మంగళవారం జేసీబీ సహాయంతో పూడిక తీత పనులను చేపట్టారు. ఈ పూడిక తీతలు పూర్తి అయితే దిగువన ఉన్న ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందే అవకాశాలు మిండుగా ఉన్నాయని, యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ద్వారా చేపట్టిన ఈ పనుల పట్ల పలువురు రైతాంగం హర్షాన్ని వెలుబుచ్చాయి. ఈ పూడిక తీత పనులను సీపీయం పార్టీ రాష్ట్ర నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు పరిశీలించి ట్రస్ట్ ద్వారా రైతాంగానికి చేస్తున్న మేలును కొనియాడారు. యలమంచి సీతారామయ్య స్ఫూర్తితో పనిచేస్తున్న ట్రస్ట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ, రైతులు తెల్లం ధర్మయ్య, చిరంజీవి, వెంకటేశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా మహిళ కాంగ్రెస్ సభ్యత్వం నమోదు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ బీ.బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ .. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆదేశాల మేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న సూచనలతో మహిళా కాంగ్రెస్ సభ్యత్వం తన పరిధిలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. తనకు సమకరించి సభ్యత్వంను స్వీకరించిన మహిళా కాంగ్రెస్ బలపరిచి మహిళా సోదరీమణులందరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



*సారపాక, ప్రభాతవార్త :*

సారపాకలో గల బ్రిలియంట్ విద్యాసంస్థల నందు బొడ్డెమ్మ పండుగకు చివరి రోజు బతుకమ్మ పండుగకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన సంబురాలలో ముందుగా పాఠశాల ఆవరనలో ఉన్న సరస్వతి దేవి అమ్మవారిని పూజించి సంప్రదాయ బద్ధంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలైన స్వర్ణకుమారి అమ్మవారికి పూలమాల వేసి గౌరిదేవి పూజ నిర్వహించారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థలలోని ఉదయగిరి, ఆరావలి, నీలగిరి టీమ్స్ యొక్క విద్యార్థులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు ఆడుతూ, నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబురాలను కన్నుల పండుగగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ బీఎస్ఆర్ బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెడ్ మిస్సెస్ స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇల్లెందు వాసికి డిఎస్‌సిలో మొదటి ర్యాంక్

*ఇల్లెందు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :*



ఇల్లెందు మండలం సంజయ్‌నగర్‌కు చెందిన కొ ంపెల్లి కోటేశ్వరరావు ఇటీవల విడుదల చేసిన డిఎస్‌సి-2024 ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ విభాగం( సోషల్)లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొదటి ర్యాంకు సాధించాడు. ఇదేకాక గురుకులం, గ్రూప్-4, గ్రూప్-1 ప్రిలిమ్స్, హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాలలో కూడా ర్యాంకులు సాధించాడు. పేద కుటుంబం నుండి వచ్చిన కోటేశ్వరరావు నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఇల్లెందు ప్రాంతానికి గర్వకారణమని, యువతకు ఆదర్శమని స్థానికులు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం తన కోరికని కోటేశ్వరరావు తెలిపాడు. ఈ విజయం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, స్థానిక ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎకో బ్రిక్స్ తయారీలో టేకులపల్లి కార్యదర్శి దీప్తికి ప్రశాంపత్రం



*టేకులపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 01 :*

టేకులపల్లి మండలంలోని టేకులపల్లి, గోల్యాతండా ఇంచార్జీ కార్యదర్శి వీ. దీప్తికు సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో ఎకో బ్రిక్స్ తయారీలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించినందుకు జిల్లా కలెక్టర్ ప్రశాంశ పత్రం అందజేశారు. ఈ సందర్బంగా టేకులపల్లి కార్యదర్శి వీ దీప్తి మట్లాడుతూ.... జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలు నిర్వహిచారని ఇందులో భాగంగా ఎకో బ్రిక్స్ తయారీలో ఉత్తమ ప్రతిభకు ప్రశాంసాపత్రం అందినట్లు ఆమె తెలిపారు. దీంతో టేకులపల్లి మండల అధికారులు, గ్రామస్థులు ఆమెను అభినందించారు.

## అంటు వ్యాధులపై శిక్షణ



*టేకులపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 01:*

టేకులపల్లఇ మండలంలోని సులానగర్ పీహేచ్‌సీలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి కీటక జనిత వ్యాదులు, అంటు వ్యాధులు క్షయ కుష్టు వ్యాధులపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రజలకు సోకే వ్యాధులలో కీటకాల ద్వారా ఒకరి నుంచి ఒకరికి వచ్చే వ్యాధుల శామే అధికంగా ఉంటుందని కాటట్టి కిటాకల ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా డెంగ్యూ, చికెనే గున్యా బోదకాలు మెదడువాపు టైపాయిడ్ కలరా. కమెర్లు ఆంత్రాక్స్, క్షయ వ్యాధి వ్యాధులపై అవగాహన కల్పించాలని సులానగర్ పీహేచ్‌లో వైద్యసిబ్బందితో కోరారు.అనంతరం బతుకమ్మ పండుక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, డిప్యూటి పారా మెడికల్ ఆఫీసర్ గన్యా, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, సులానగర్ పీహెచ్‌సీ సిబ్బంది దేవా, పోరండ్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, కౌసల్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## "రావి ప్యానెల్ " కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యేని కలిసిన లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ



**సత్తుపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**

సత్తుపల్లి లారీ అండ్ టిప్పర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారం జరిగిన ఎన్నికల్లో రావి నాగేశ్వరరావు ఫ్యానెల్ అభ్యర్థులు సమీప ప్యానెల్ పై విజయం సాధించడం జరిగింది. లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రావి నాగేశ్వరరావు, కొండపల్లి రమేష్ రెడ్డిలు ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లను మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నాగేశ్వరరావు ప్యానెల్ ఎన్నికల్లో విజయం సాధించడంపట్ల అధ్యక్ష, కార్యదర్శులు రావి నాగేశ్వరరావు ,కొండపల్లి రమేష్ రెడ్డి మరియు ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్, ఉప కార్యదర్శి పాలకుర్తి దాసు, కోశాధికారి షేక్.మౌలాలీలను ఎమ్మెల్యే దంపతులు లారీ యూనియర్ నూతన ప్యానెల్‌కు శుభాకాంక్షలు తెలిపి వారిని ఎమ్మెల్యే దంపతులు ఘనంగా సన్మానించారు. లారీ యూనియన్ సమస్యలకు ఎల్లప్పుడు సహాయ, సహకారాలు అందిస్తూ అండగా ఉంటారని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలి

### - ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి హెచ్.వెంకటేశ్వరరావు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :**

విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని, పట్టుదలతో చదువుకొని తల్లిదండ్రులకు కళాశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి హెచ్.వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య కీలకదశ అని విద్యార్థులు చదువులో ముందంజలో ఉండాలని, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించాలన్నారు. చెడువ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సత్యప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు చక్కటి క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.శేషుబాబు, పి.శంకర్, జూనియర్ లెక్చరర్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ.ఖుర్షిద్ అహ్మద్, ఎస్.నాగేశ్వరరావు, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, లైబ్రరీ అసోసియేషన్ సంఘం బాధ్యులు పోచాలరావు, అధ్యాపకులు వి.బాబూరావు, బి.సురేష్, టి.కృష్ణ, డి.కిరణ్‌కుమార్, బి.కిరణ్, ఎస్.కన్నారావు, వి.బ్రహ్మయ్య, గీత, వెంకటలక్ష్మి, ఉదయశ్రీ, ప్రభావతి, వెంకటేశ్వరరావు, శారద, లక్ష్మి, వసంతరావు, ఎండీ.నజ్రీన్ కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలో వైద్య శిబిరం

**సత్తుపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**



సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయలలో మున్సిపల్ కమిషనర్ ఎం. రవిబాబు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్వేచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మిలకు, డ్రైవర్లు, ఓటర్ వర్కర్లకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి కావాల్సిన మందులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ డా. రాధాకృష్ణ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సమీర్, మున్సిపల్ సిబ్బంది బాబురావు, రవి, పురుషోత్తం, రామారావు, మెడికల్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

## పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**దమ్మపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఆద్వర్యంలో ఈ వేడుకలు జరగ్గా విదా ర్యర్థులు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఉదయం నుండి విద్యార్థులు బతుకమ్మను పూలతో పేరుస్తూ ఉత్సాహంగా ఉల్లాసంగా విద్యార్థులు గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటి చైర్మన్ పాకనాటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఊటకు నాని కూలిన తాటాకు ఇల్లు



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తిరుమలకుంట కాలనీలో నీటి ఊటకు నాని తాటాకు ఇల్లు కూలిపోయింది. కాలనీలోని మడివి కామరాజు, వెంకప్పలకు చెందిన తాటాకు ఇల్లు సమీపంలో గుట్టలపై నుండి వచ్చే ఊటకు ఇంటి గోడలు నాని మంగళవారం ఉదయం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోయినప్పటికి గృహోపకరణాలు అన్నీ లోపలే ఉండటంతో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## హైస్కూల్‌లో బతుకమ్మ సంబురాలు



**అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. హెచ్‌ఎం హరిత ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను కాంప్లెక్స్ పరిధలోని అన్ని పాఠశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. రకరకాల పూలతో విద్యాుర్థులు బతుకమ్మలను తయారు చేసి వాటి వద్ద ఆడిపాడటం సమైక్యతకు చిహ్నమని అన్నారు. ఈ సాంప్రదాయాలను భావి తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలల్లో బతుకమ్మవేడుకలను నిర్వహించామని అన్నారు. అనంతరం బతుకమ్మలను పేర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు



**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :**

రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత ముఖ్యఅతిధిగా మాట్లాడారు. ప్రతిఒక్కరు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను క్రమంతప్పకుండా పాటించాల న్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పిన పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడేపాటి వెంకటేశ్వర్లు, దొడ్డ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఘనంగా మాజీ వైస్ ఎంపిపి జన్మదిన వేడుకలు



**దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,1,ప్రభాతవార్త**

;మాజీ వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు మంగళవారం ఆయన కార్యలయం వద్ద ఘనంగా నిర్వహిచారు.జన్మదినం సందర్భంగా దారా మల్లిఖార్జునరావుతో ఆయన అభిమానులు కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజనికి మీరు చేసే సేవలు అమోగమని కొనియాడారు.కార్యక్రమం అనంతరం పంచాయతీ కార్మికులకు దారా మల్లిఖార్జునరావు నూతన వస్త్రాలను పంపిణి చేశారు.మండల ప్రజలు,ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సదాశివరావు,చినశెట్టి సత్యనారాయణ,గట్ల కుమార్ స్వామి,విజయ మారుతీ శర్మ,శ్రీరాముల సత్యనారాయణ చారి,తదితరులు పాల్గోన్నారు.

## పామాయిల్ టన్ను 17 వేల మద్దతు ధరపై రైతులు హర్షం



**దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,1,ప్రభాతవార్త ;**

పామాయిల్ టన్ను 17 వేలు మద్దతు ధరకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.మంగళవారం అల్లిపల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తమ్మలతో కలిసి ఖమ్మం వరద ప్రాంతలను పర్యటించడానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివ రాజ్‌సింగ్ చౌహన్‌కు పామాయిల్ మద్దతు ధర కల్పించాలని వినతిపత్రం అందించటం జరిగిందని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున డీల్లీలో కేంద్ర మంత్రితో మంత్రి తమ్మల మాట్లాడి పామాయిల్ మద్దతు ధర టన్నుకు 17 వేల వరకు పెంచటానికి కృషి చేసినందుకు మన రాష్ట్రముఖ్యమంత్రికి,వ్యవసాయ శాఖ మంత్రి తమ్మలకు పామాయిల్ రైతుల తరపున పత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గుత్తా రాజా,యర్ర వసంతం,కె.వి.సత్యనారయణ,దొడ్డ అప్పారావు,కొయ్యల అచ్యుతరావు,దొడ్డ బాస్కరావు,బచ్చు సత్యనారాయణ, దొడ్డ సత్యం,బాల రామారావు,బొల్లికొండ నాడేశ్వరావు, సూరిబాబు,నజీర్ తదితరులు పాల్గోన్నారు.

## గాంధీ జయంతి వేడుకలకు హాజరు కావాలి

**దమ్మపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

నేడు అనగా బుధవారం జరుపుకునే జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను దమ్మపేట మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సోదరులు హాజరు కావాలని కోరారు. దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో గల గాంధీ విగ్రహం వద్ద ఉదయం 8.30కి జయంతి వేడుకలు జరుగుతాయని కావున సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు.

# నేటి నుండే బతుకమ్మ సంబరాలు

## ఎంగిలి పువ్వు బతుకమ్మతో మొదలు

వైరా, అక్టోబర్01,ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృనకతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది , ప్రకృతిని పూజించే పండుగ 9 రోజులు పాటు ఆడి పాడి గౌరీవేదిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే పూల సంబరం బతుకమ్మ పండుగ 9 రోజులపాటు సాగే పూల ఉత్సవం భాద్రపద అమావాస్యనాడు ఎంగిలి పూల బతుకమ్మగా ప్రారంభమై 9రోజులుపాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగిశాయి. ఈ 9రోజులు పాటు మహిళలు చేసే హడావుడి అంతా ఇంతా కాదు ప్రకృతి లభించే ప్రతి పువ్వు ఏరికోరి తెచ్చి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారు.

**బతుకమ్మ పూలకు ప్రత్యేకతలు ఎన్నో**

ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలుగా పేర్చడం కోసం ఉపయోగిస్తారు. తంగేడు గునుగు బంతి చామంతి సంపెంగ మోళ్ళ సీత జడలు రుద్రాక్ష పోక బంతి మల్లె మందారం మరువం పారిజాతం కమలం తామర గన్నేరు గుమ్మడి గులాబీ పట్టుకుచ్చుల పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు. చిన్న పెద్ద ముసలి ముతక తేడా లేకుండా ప్రతిఒక్కరూ ఈ సంబరాల్లో పాల్పంచుకుంటారు.

**9 రోజులు బతుకమ్మ వేడుకలు**

నైవేద్యాలు ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి రోజు ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో



బతుకమ్మలను పేర్చి పూజిస్తారు. అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు బియ్యం, పిండి నూకలు కలిపి ప్రసాదం తయారు చేస్తారు. రెండో రోజు ఆశ్వీజ శుద్ధ పాడ్యమి నాడు అటుకుల బతుకమ్మను జరుపుకుంటారు. అటుకులు పప్పు బెల్లంతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి నివేదిస్తారు. మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మతో మహిళలు సంబరాలు చేసుకుంటారు. ముద్దపప్పు పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి గౌరీదేవికి సమర్పిస్తారు. నాల్గో రోజు నాను బియ్యంతో బతుకమ్మను జరుపుకుంటారు. నానబెట్టిన బియ్యం బెల్లం పాలు కలిపి నైవేద్యం తయారు చేసి అమ్మవారికి నివేదించి వేడుక చేసుకుంటారు. నీకు ఐదో రోజు అట్ల బతుకమ్మ జరుపుకుంటారు. ఈరోజు అమ్మవారికి అట్లను దోశలను పెట్టి పూజిస్తారు. ఆరో రోజు బతుకమ్మను జరుపుకోరు. ఆ రోజు అలిగిన బతుకమ్మ పేరుతో సంబరాలకు దూరంగా ఉంటారు. మళ్లీ ఏడో రోజు వేపకాయల బతుకమ్మతో వేడుక చేసుకుంటారు. వేప పండ్లలా బియ్యం పిండిని చుట్టి వాటిని బాగా వేయించి వాటిని నైవేద్యంగా సమర్పిస్తారు. 8వ రోజు వెన్నముద్దుల బతుకమ్మతో సంబరాలు జరుపుకుంటారు. ఆశ్వీజ శుద్ధ దశమి అంటే దుర్గాష్టమి నాడు ఐదు రకాల నైవేద్యాలతో సద్దుల బతుకమ్మ రోజు అమ్మవారికి నైవేద్యంగా



పెరుగన్నం నువ్వులు అన్నం తయారు చేసి అమ్మవారికి నివేదిస్తారు. ఈ 9 రోజులు అమ్మవారికి నైవేద్యం పెట్టే వాటిలో రకరకాల త్రుణ ధాన్యాలు వినియోగిస్తారు.

పువ్వులతో చక్కగా బతుకమ్మను త్రికోణకారంలో పేర్చి దానిపై పసుపుతో గౌరమ్మను తయారు చేసి పెడతారు. ఇలా తయారు చేసిన బతుకమ్మను దైవంగా పూజిస్తారు. ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటే నమ్మ వాయునం అంటూ పల్లెంలో తెచ్చిన నీళ్లతో వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఈ ఊరు ఆ ఊరు అన్న తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకుతాయి.

**ఆచారాలు, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ పాటలు**

బతుకమ్మ పాటల్లో పురాణ ఇతిహార కథలు మొదలుకొని తెలంగాణ వీరుల కథలు జానపద ఇతివృత్తాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా బతుకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. అందరు సమిష్టిగా జరుపుకునే అందమైన అద్భుతమైన పండుగ ఒకటే అని చెప్పడం తెలంగాణకే గర్వకారణం.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి...

### డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సైదులు



కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

ప్రభుత్వ వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సైదులు కోరారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా కార్యకర్తల మండల స్థాయి సమావేశాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంసీహెచ్ ప్రోగ్రాం ను సమీక్షించారు.ఏఎన్‌సీల ఎర్లీ రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకొను విషయమై అవగాహన కల్పించారు.రోగులకు మెరుగైన సేవలు అందించాలని, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలవాలని పిలుపు నిచ్చారు.అనంతరం తాళ్లగూడెంలో పర్యటించి రోగులు,గర్భిణీ మహిళలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగితెలుసుకున్నారు.ఈ సమావేశంలో డాక్టర్ నెల్లూరి చందన, సీహెచ్‌వో సుధారాణి, హెచ్ఈవో వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్‌లు, ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్ళగూడెంలో భజనలు ఆరంభం

కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

తాళ్ళగూడెం అభయాంజనేయ స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 3రోజుల పాటు నిర్వహించే ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలు మంగళవారం ఆరంభం అయ్యాయి.తొలి రోజు భజన బృందం సభ్యులు నాగుబండి హన్మంతరావు సారథ్యంలో ప్రారంభమైయ్యాయి.భక్తులు హాజరై భజన చేశారు.ఈ కార్యక్రమంలో పుచ్చకాయల సత్యనారాయణ, బొల్లు వెంకటేశ్వర్లు, నూతలపాటి నాగేశ్వరరావు, కంపసాటి కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు పరచాలి...

### — రైతు దీక్షలో బీజేపీ నాయకులు బట్టు

కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:





రైతులకు ఎన్నికలకు ముందు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బట్టు నాగేశ్వరరావు మంగళవారం డిమాండ్ చేశారు.బీజేపీ రాష్ట్ర నేత, ఎంపీ ఈటెల రాజేందర్ నాయకత్వంలోన పేదల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి,మెడ్చల్ జిల్లా ఇన్‌చార్జ్ బట్టు నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఇందిరా పార్కు వద్ద 24గంటల నిరాహార దీక్షలో బట్టు నాగేశ్వరరావు పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెత్తున పాల్గొని సభను



విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.... రైతులకు ఇచ్చిన హామిని నెరవేర్చకుండా రైతులను మోసం చేస్తున్నారని కొత్తగా హైడ్రా పేరుతో పేద ప్రజలను కన్నీరు మున్నీరుగా విలపించి వారికి కంటికి కునుకు లేకుండా చేస్తున్నారని బడా బాబులను వదిలిపెట్టి పేదల పొట్ట గొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇది సరియైన పద్ధతి కాదన్నారు.ప్రభుత్వం తన చర్యలను వెంటనే వెనక్కి తీసుకొని పేదల జోలికి పోకుండా చూడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.లేని యెడల రానున్న రోజుల్లో పేదల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా అన్ని విధాలుగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నల్లమోలు రాజీవ్‌రెడ్డికి డాక్టరేట్



వైరా, అక్టోబర్01,ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్ అండ్ సోషల్ ఇంక్లూషన్ ఏ స్టడీ ఆన్ ది క్రాస్ సెక్షనల్ ఎనాలసిస్ ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్ ఇన్ తెలంగాణ అంశంపై చేసిన పరిశోధనకు గాను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ది సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూషన్ అండ్ ఇంక్లూసివ్ పాలసీ విభాగం నుండి రాజీవ్‌రెడ్డి డాక్టరేట్ అందుకున్నారు. గతంలో కూడా రాజీవ్‌రెడినడ 2017 హైదరాబాద్ కేంద్రీ విశ్వవిద్యాలయం నుండి రాజనీతి శాస్త్రంలో ఎంఏ 2018లో ఎంపిలు పూర్తి చేసి ప్రభుత్వ కెఎల్ యూనివర్శిటీ విజయవాడలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక సాయం



వైరా, అక్టోబర్01,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పల్లిపాడు గ్రామానికి చెందిన ఎంబిబిఎస్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని పానెం హరితకు రూ.10వేలను వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా వైరా సాయిబాబా మందిరంలో మంగళవారం అందించారు. అనంతరం ముచ్చర్ల లక్ష్మీకుమారికి కుట్టుమిషన్‌ను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపఆ మురళీకృష్ణ మాట్లాడుతూ పేద నిరుపేద విద్యార్థులు ఆదుకోవడం వారి హాస్టల్ ఫీజు నిమిత్తం ఫీజులు నిమిత్తం విద్యార్థులను ఆదుకున్నామని నిరుపేద విద్యార్థులకు సహాయం అందించడంలో వైరా లయన్స్‌క్లబ్‌లు అండగా ఉంటాయని మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మరికంటి రాంగోపాల్, జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, తాటికొండ రాము, కట్ల సురేష్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొన్నారు.

## హనుమాన్ చాలిసా పారాయణం

వైరా, అక్టోబర్01,ప్రభాతవార్త:



వైరాలోని అలుగుల దగ్గర ఉన్న శ్రీఆంజనేయస్వామి మందిరంలో హనుమాన్ భక్తులు మంగళవారం నాడు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు పులిహార తీర్థప్రసాదాలు నిర్వహించారు. హనుమాన్ భక్తులు మిట్టపల్లి మహాలక్ష్మి రంగా వాసవి రాయల రోజా వనమా నిర్మల రంగా ఝాన్సి మాదినేని సునీత తదితరులు పూజలు నిర్వహించారు.

## వరి పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు



*తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. రవికుమార్, శాస్త్రవేత్త డాక్టర్ వి. చైతన్య, తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, కుమారి, త్రివేణి తదితరులు మంగళవారం మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో రైతులు సాగు చేస్తున్న వరి పంటలను సందర్శించి, రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వరి పంటను ఆశించే అగ్గి తెగులు, ఎండాకు తెగులు, సుడి దోమ తదితర వాటి నివారణకు పిచికారి చేయాల్సిన ద్రావణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సెక్రటరీలు ప్రజలకు అందుబాటులో ఉండాలి: రాగమయి



*పెనుబల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

గ్రామాల్లో సెక్రటరీలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల ఎంపిఓ, అన్ని గ్రామాల కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పాలన పారదర్శకంగా ఉండాలని, కార్యదర్శులు అందుబాటులో ఉండి, ప్రభుత్వ సహాయం అందించాలని సూచించారు. పలు సర్టిఫికేట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరగా అధికారుల ద్వారా సర్టిఫికేట్లు అందించాలని సూచించారు. గ్రామాల్లో నర్సరీలను పరిశీలించి మొక్కలు నాటి, ఆ మొక్కల రక్షణ చూడాలన్నారు. గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌లను ఖచ్చితంగా శుభ్రం చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్, నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, సోమరాజు సీతారామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పసుమర్తి విశ్వనాథ్, బి. కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన ఎస్.ఎస్.పాలెం విద్యార్థులు



*సత్తుపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం, సధాశివునిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ఖమ్మంలో సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపికైనారు. అండర్ 14 వాలీబాల్, అండర్ -14 కబడ్డీ విభాగాల్లో జి. లాస్య ప్రసన్న, జి. రోహిణి అనే విద్యార్థులు జిల్లా స్థాయిలో ఆడి గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు. రాష్ట్రలో ఎంపికైన విద్యార్థులకు హెడ్ మాస్టర్, పిడి రజని, ఉపాధ్యాయులు అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మువ్వా, కోరం



*కల్లూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలు మంగళవారం కల్లూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటేపల్లి కిరణ్‌కుమార్ మామకు హైద్రాబాద్‌లోని సెక్రటేరియట్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.

## రామచంద్రాపురంలో పశువైద్య శిబిరం




*తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామచంద్రాపురంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశువైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోపాల మిత్ర పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నిషిజోషి శిభిరంలో 25 పశువులను పరీక్షించి వాటికి గర్భకోశ వ్యాధులకు సంబందించి చికిత్స అందించారు. 50 గేదె దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎం. వెంకటేశ్వరరావు, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ నాగరాజు, చొక్కారావు, గోపాలమిత్రలు ఎన్. బాబూరావు, ఆర్. లక్ష్మణరావు, జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా

*తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త*



గాంధీ జయంతి సందర్భంగా నేడు ఉదయం గం. 9.00ల నుండి తల్లాడ రైతు వేదిక నందు తల్లాడ లయన్స్ క్లబ్ ఆర్థిక సహకారంతో అర్హులైన దివ్యాంగులందరికి 50 శాతం ఉచిత బస్‌పాస్‌లను అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్ ఫొటో తీసుకుని వచ్చి బస్‌పాస్‌లను పొందవచ్చని ఆమె తెలిపారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చని, మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరు లయన్స్ క్లబ్ తల్లాడ వారి ఆర్థిక సహాయంతో అందించే బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు.

## యూనివర్శల్‌లో బతుకమ్మ సందడి



*తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

స్థానిక యూనివర్శల్ విద్యాలయంలో మంగళవారం నుండి బతుకమ్మ సందడి మొదలైంది. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పాఠశాలకు సెలవు కావడంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మంగళవారం పూలతో బతుకమ్మను తయారుచేసి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేశారు. బతుకమ్మ దేవతకు పుష్పాలతో అలంకరించి బతుకమ్మ కీర్తిని అలరించి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మేరీ సోఫియా, కటికి కృష్ణవేణి, నాగమణి, సమత, రోహిణి, రమాదేవి, బీజాన్, మనీషా, శ్రావణి, గీతాంజలి, చల్లా కృష్ణవేణి, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## శాంతినగర్‌లో వెలిసిన విద్యా కుసుమాలు

### - ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన దళిత తేజాలు

*కల్లూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త*



వైద్య విద్యను అభ్యసించేందుకు నిర్వహించే నీట్ ఫలితాల్లో మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని శాంతి నగర్‌కు చెందిన విద్యా కుసుమాలు అత్యంత ప్రతిభ కనబరచి ఎంబిబిఎస్‌లో సీట్లు సాధించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన దళిత తేజాలు కొత్తపల్లి స్వరూప, నీట్ పరీక్షలో 565 మార్కులు సాధించింది. అలాగే తేళ్ళపుట్ట ఉదయ్ కిరణ్ వరంగల్ ప్రతిమ వైద్య కళాశాలలో సీటు సాధించాడు. ఖమ్మంపాటి స్నేహ పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో సీటు సాధించి శాంతినగర్‌లకు గర్వకారణంగా నిలిచారు. వీరిని శాంతినగర్ పెద్దలు, మేధావులు, రాజకీయ నాయకులు, యువత అభినందించారు.

## పాకాల రమేష్‌ను పరామర్శించిన యూటిఎఫ్ నూతన కమిటీ సభ్యులు



*కల్లూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పిఆర్‌టియు మండల అధ్యక్షులు పాకాల రమేష్‌ను మంగళవారం టీఎస్ యూటిఎఫ్ నూతన కమిటీ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో నూతన కమిటి అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కె. విజయ్‌కుమార్, ఆడిట్ కమిటి కన్వీనర్ వై. అప్పారావు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ జి. సుధీర్, టిఎస్ యూటిఎఫ్ ముఖ్య కార్యకర్తలు ఆర్. నిర్మల, జ్యోతి, డి. హరీసెన్ ఉన్నారు.

## పోషణ అభియాన్ కార్యక్రమం

*కల్లూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

కల్లూరు మార్కెట్ యార్డు నందు కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని చంద్రుపట్ల, పేరువంచ, చిన్నకోరుకొండి, కల్లూరు, కల్లూరు మండలం సిడిపిఓ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు పోషకాహార లోపాలు తగ్గించుట, శిశు మరణాల రేటు తగ్గించుట, గర్భిణీ మహిళలు, శిశువు బరువు సరైన విధంగా ఉండే ఆహార నియమాలు గురించి కల్లూరు మండలం అంగన్‌వాడీ టీచర్లకు మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా కల్లూరు సిడిపిఓ ఆధ్వర్యంలో కల్లూరు మండలం నుండి 25 మంది శ్రీమంతం, 20 మందికి అక్షరాభ్యాసం, 6 గురికి అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు సిడిపిఓ జ్యోతి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎండిఓ, మెడికల్ ఆఫీసర్, ఏపిఎం, పోషణ అభియాన్ కోఆర్డినేటర్, ఏసిడిపిఓ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

## -బిజేపి సభ్యత్వ నమోదు జిల్లా

## ఇంచార్జ్ ఎడ్ల అశోక్‌రెడ్డి పిలుపు

*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని బిజేపి పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ ఎడ్ల అశోక్‌రెడ్డి పిలుపు నిచ్చారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరే విధంగా బిజేపి కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా మంగళవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బిజేపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని బిజేపి శక్తి కేంద్రం ఇంచార్జ్‌లకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఎడ్ల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని బిజేపి



పార్టీలో సభ్యులుగా చేర్పించి ప్రధానమంత్రి నరేంద్రమోడికి మద్దతుగా నిలబడాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలంలో ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో 200 మందిని బిజేపి పార్టీ సాధారణ సభ్యత్వాలు చేయించాలని ఆయన చెప్పారు. ప్రతి ఇంటికి బిజేపి

కార్యకర్తలు వెళ్ళి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ దేశ రక్షణ, దేశాభివృద్ధిలో ప్రియతమ ప్రధానమంత్రి నరేం ద్రమోడి చేస్తున్న కృషిని వివరించాలని ఆయన చెప్పారు. అధిక సంఖ్యలో ప్రజలు అందర్ని భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేర్పించే విధంగా పార్టీ కార్యకర్తలు బాధ్యతగా చేపట్టాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం అయ్యే విధంగా పని చేయాలని ఆయన చెప్పారు. రాభోయే స్ధానిక సంస్థల ఎన్నికలలో బిజేపి పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేపి సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ శ్యామ్‌రాథోడ్, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీపుద్దీన్, మండల బిజేపి నాయకులు గోవిందరావు, సతీష్ , నరేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సబ్ సెంటర్‌లలో వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలి

## -డిఐవో డాక్టర్ చందునాయక్ వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

ప్రతి బుధవారం, శనివారం అన్ని సబ్ సెంటర్‌లలో చిన్నపిల్లలకు, గర్భిణీస్త్రీలకు వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐవో) డాక్టర్ బి.చందునాయక్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించారు. ప్రజలకు



అందుతున్న వైద్య సేవలను గురించి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్‌ను ఆయన అడిగి తెలుకున్నారు. హస్పిటల్ రికార్డులను, వ్యాక్సి న్ నిల్వలను ఆయన పరిశీలించి ఫార్మసిస్టు జి.జోష్నకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఆశడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.చందునాయక్ మాట్లాడుతూ ప్రతి ఇంటిని వైద్య సిబ్బంది సందర్శించి 30 ఏళ్ళు పైబడిన వారికి అసంక్రమిత వ్యాధులను గురి ్తంచడం కోసం అన్ని పరీక్షలు చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్

ఎన్.నాగమణి, వైద్యాధికారి డాక్టర్ ఎండి.సన, సిహెచ్‌వో శాంతిరాణి, హెచ్‌ఇవో బి.వీరన్న, సూపర్‌వైజర్‌లు విజయకుమారి, ఏడుకొండలు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ర్త్రాష వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ మన్యం

*ముదిగొండ అక్టోబర్ 01, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా డాక్టర్ మన్యం రమేష్‌బాబు, జనరల్ సెక్రటరీగా డాక్టర్ గంధం నాగయ్య గెలుపొందారు. తెలంగాణ రా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం శాంతినగర్ హైదరాబాద్ లో జరగగా మన ప్యానెల్ నుండి పోటీ చేసిన 12 మంది అభ్యర్థులకు 12 మంది క్లీన్ స్వీప్‌తో గెలుపొందరు. మొత్తం 678 మంది డాక్టర్లు ఉండగా మొత్తం 66 ఓట్లు పోలయ్యాయి. ప్రెసిడెంట్ అభ్యర్థిగా గెలుపొందిన డాక్టర్ మన్యం రమేష్‌బాబుకి 399 ఓట్లు పడగా ప్రత్యర్థి అభ్యర్థి డాక్టర్ ఎం.నాగరాజు యాదవ్‌కి 24 ఓట్లు పోలయ్యాయి 195 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలోని వెటర్నరీ హాస్పిటల్ నందు వారిని శాలువాతో సత్కరించి



పూల బొకేతో అభినందించి ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదిగి అందరికీ అండగా ఉండాలని ముదిగొండ మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.అశోక్ కోరారు. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ మారం శ్రీధర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా డాక్టర్ గంధం నాగయ్య, కోశాధికారిగా శ్రీధర్‌వర్మ, వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బద్ద రాజేందర్‌రెడ్డి, డాక్టర్ కౌలూరి విజయలక్ష్మి, డార్టర్ జనార్ధన్ లకావత్, డాక్టర్ వడ్డేపల్లి రమేష్ లు గెలుపొందగా జాయింట్ సెక్రటరీగా డాక్టర్ కేతావత్ భానునాయక్, డాక్టర్ నెల్లికొండ శ్రావణిగౌడ్, డాక్టర్ కండల సంతోష్‌రెడ్డి, డాక్టర్ పూదూరి రాజ్‌కుమార్‌లు గెలుపొందారు. గెలుపొందిన ప్రెసిడెంట్ డాక్టర్ మన్యం రమేష్‌బాబు మాట్లాడుతూ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల హక్కుల పోరాటనికై, సంక్షేమానికి మరియు గౌరవం పెంపొందించే విధంగా కృషి చేస్తానని అన్నిటికంటే ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిపార్ట్‌మెంట్ పునర్వ్యవస్థీకరన ఫైల్‌ని మరియు ఇతర ప్రధాన సమస్యలను ప్రభుత్వ సహకారంతో సాధించుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి.అశోక్ డి.ఎల్.డి.ఏఈఓ డాక్టర్ కిశోర్, జెవీఓ ఇందిరమ్మ, విఏ కల్పన, అటెండర్లు మణిదీప్, ఇమ్రాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# స్ధానిక సంస్ధల ఎన్నికలలో అత్యధిక స్ధానాలలో కాంగ్రేస్‌ను గెలిపించాలి

*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

రాభోయే స్ధానిక సంస్ధల ఎన్నికలలో అత్యధిక స్ధానాలలో కాంగ్రేస్ పార్టీ గెలుపొందే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. మంగళవారం అమ్మగూడెం గ్రామం నందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములును కాంగ్రేస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లవేళ్ళలా అండగా ఉంటానని ఆయన చెప్పారు. రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. తన పై ఎంతో నమ్మకంతో స్ధానిక పాలేరు శాసనసభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి



మండల కాంగ్రేస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, భూక్య రవి, అడపాల రామారావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలి



*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మూటాపురం గ్రామం నందు సిపిఎం నాయకుడు అమరజీవి శ్యామలేటి పెద్ద నారాయణ 19వ వర్ధంతిసభ ఆగ్రామ సిపిఎంశాఖ కార్యదర్శి ఏలూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యునిస్టులు ముందుంటారని ఆయన చెప్పారు. అనేక పోరాటాల ఫలితంగా ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యాయని ఆయన చెప్పారు. అమరవీరుల జ్ఞాపకార్ధం నేడు వర్ధంతిసభ జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. రైతు రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని ఆయన డిమా ండ్ చేసారు. రాభోయే రోజులలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ బాధ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, ఏలూరి రంగారావు, ఇంటూరి అశోక్, ఏలూరి రామారావు, శ్యామలేటి పెద్ద నారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో లభించే సదుపాయాలను, సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ రాయగూడెం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సూర్యాపేట జిల్లా కోదాడ నుంచి రాయగూడెం వరకు ప్రచారం చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర బృందంకు మంగళవారం రాయగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయడు బి.వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. ఈ పాదయాత్ర బృందంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బి.సత్యనారాయణ, జి.రాజు, పి.నాగేశ్వరరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎం.పురుషోత్తమరావు, సుంతరమోని నాగార్జున, బి.నాగేశ్వరరావు, టి.నాగరాజు, పాల్గొన్నారు.

# నేడు గాంధీ జయంతి వేడుకలు

**కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** కామేపల్లిలో బుధవారం ఉదయం 10గంటలకు మహాత్మాగాంధీ 155వ,జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మంగళవారం తెలిపారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొనిప్రసంగిస్తారని తెలిపారు.ఈ జయంతి వేడుకలలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

**రాష్ట్ర రెవెన్యూహౌజింగ్, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు పైలెట్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ**

**అర్బన్ డెవలప్‌మెంట్ ఆధారిటి విస్తరణ, నూతన యు.డి.ఏ.ఏర్పాటు ప్రతిపాదనలు సమర్పించాలి**

**ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి**

**సజావుగా ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు**

**ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ఆర్ఎస్, యుడిప తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి**

**ఖమ్మం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో, మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైద్రాబాద్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమీక్షలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్‌లు డా.పి.శ్రీజ, డి.మధుసూదన్‌నాయక్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి పాల్గొన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలుపై తదితర అంశాలను ఐటిశాఖపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించి ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన, వీటివల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 గ్రామ పంచాయితీలు లేదా 1 గ్రామ పంచాయితీ, 1డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలన్నారు. అక్టోబర్ 3న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, అక్టోబర్ 8న సాయంత్రం నాటికి పైలెట్‌మోడ్‌లో వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అమల్లో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఈ కార్డు కీలకం అవుతుందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, డిజిటల్ కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటి పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులు కేటాయిస్తామన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్‌లో నమోదు చేయాలన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్ ప్రాజెక్టుల ద్వారా తెలుసుకొని వాటిని సవరించాలన్నారు. ఎల్ఆర్ఎస్



సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, ప్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుని 3నెలలు గడిచిందని ఇప్పటికీ దరఖాస్తుల పరిష్కారం చేయకపోవడానికి గల కారణాలను తెలియజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి అర్హులను మాత్రమే ఆమోదించాలన్నారు. జిహెచ్ఎంసి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్దిదారులకు కేటాయించని డబుల్‌బెడ్‌రూమన ఇండ్లకు దసరా కంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి చైర్మన్, కలెక్టర్ కన్వీనర్‌గా ఏర్పాటు చేసుకొని లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్నవడ్లను బియ్యంగా మార్చి జనవరి మాసం నుంచి సన్నబియ్య రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తామని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీపడవద్దని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, కుటుంబంలో ఉన్న మహిళ పేరు మీద ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఒక వ్యక్తి ఒకే కుటుంబంలో ఉండే విధంగా ఫ్యామిలీ కార్డుల రూపకల్పన ఉండాలని, రెండు కార్డులలో ఒకరి పేరు రావద్దన్నారు. అక్టోబర్ 3 నుంచి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 ప్రాంతాలను పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని, దీనికోసం అర్బన్ ప్రాంతాల్లో ఆర్‌డిఓ రూరల్ ప్రాంతాల్లో జోనల్ కమీషనర్ స్థాయిని గుర్తించి వారి పర్యవేక్షణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు కార్యక్రమం నిర్వహించాలన్నారు. అక్టోబర్ 3



నుంచి అక్టోబర్ 8వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివరాలు సేకరణ పూర్తికావాలని, దీనికి అనుగుణంగా గ్రామాలు, పట్టణ వార్డులోని కుటుంబాల సంఖ్య అధారంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సీఎస్ కలెక్టర్‌కు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన గ్రామాలు డివిజన్ నుంచి ప్రతి కుటుంబం వివరాలు సేకరించి వివరాల నమోదు చేయాలన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి రావాలని, ఆదాయ పరిమితితో సంబంధం లేదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్‌మెంట్ ఆధారిటి విస్తరణ, నూతన అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటి రూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని సీఎస్ జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. అర్బన్ డెవలప్‌మెంట్ ఆధారిటీల్లో ఏజెన్సీ ఏరియాలను కలుపవద్దని అన్నారు. ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ సమయంలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉంటే క్రమబద్ధీకరణ చేయవద్దని, దీనికి సంబంధించి నీటి పారుదల శాఖ అధికారుల మద్దతు తీసుకోవాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్‌డిఆర్‌ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం మరమ్మత్తుకు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు మొదలగు భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని,ఆ వివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందుకు విడుదల చేసిన నిధులను పరిహారం అందించేందుకు అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టేందుకు, ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపుకు త్రాగునీటి పైప్‌లైన్ పనుల పునరుద్దరణ పనులకు వినియోగించాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్నవడ్లకు ప్రభుత్వం క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందన్నారు. సన్న, వడ్ల కొనుగోలుకు క్వింటాల్‌కు రూ.500 అధికంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సన్నదాన్యం, దొడ్డు ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన మౌళిక వసతులను కల్పించాలన్నారు. సన్నవడ్ల గుర్తింపు ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కోసం ఖమ్మం జిల్లాలో ఉన్న 5 నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, ఆసెంబ్లీ నియోజకవర్గంలో కేటాయించిన బృందాలకు అవసరమైన అవగాహనను వెంటనే అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఇళ్ల లక్ష్యాలను కేటాయించి ఉదయం, సాయంత్రం వారి పనితీరు పర్యవేక్షించాలని, ఇంటింటికి తిరిగి ఆఫ్‌లైన్‌లో పూర్తి వివరాలు సేకరించి సర్వే చేపట్టాలని, దీనికి తగిన విధంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా పంచాయితి అధికారి ఆశాలత, ఆర్డీవోలు, గణేష్, రాజేందర్, మున్సిపల్ కమీషనర్లు రవిబాబు, వేణు, అహ్మద్, షఫీ ఉల్లా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యం

**రాష్ట్ర పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్**

**పినపాక, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని రాష్ట్ర పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్ అన్నారు. జిల్లాలోని ఏకైక జాతీయ ఉత్తమ పంచాయతీగా ఎంపికైన భూపాలపట్నంను మంగళవారం సందర్శించి పరిశీలించారు. డిఎల్‌పిఓ సుధీర్ కుమార్, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వరరావు, కార్యదర్శి చంద్రకుమార్‌తో కలిసి పంచాయతీల్లో పచ్చదనం, పరిశుభ్రత, శానిటేషన్ నిర్వహణను స్వయంగా పరిశీలించారు. ముందుగా ఆయనకు గిరిజనుల సాంప్రదాయ పద్ధతిలో డప్పు



వాయిద్యాల నడుమ మండలాధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పంచాయతీలో ఎంపిక చేసిన అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో ఆయన పరిశీలించారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, మాజీ ఉప సర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ కృష్ణం రాజు మాట్లాడుతూ గ్రామస్తులందరి ప్రోత్సాహంతోనే రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. పంచాయతీ అభివృద్ధిలో భాగంగా తమకు సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రమాణాల ఆధారంగా ప్రతిదశలోనూ ప్రత్యేక బృందాలచే తనిఖీలు నిర్వహించి సమగ్ర పరిశీలన జరిగిన అనంతరం అవార్డుకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన వీధి దీపాలు, తడి, పొడిచెత్త సేకరణ, పారిశుధ్య పనులు, గ్రామంలో అంతర్గత రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామాల ఏర్పాట్లు, రహదారుల వెం మొక్కల పెంపకం, పాఠశాలల అభివృద్ధి, తదితర అంశాలు పరిశీలించినట్టుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరభద్రస్వామి, కార్యదర్శులు రహీం, ఉమా మహేశ్వరరావు, నాగిని, జ్యోతి, పద్మ, తరుణ్, సంపత్, సాంబశివరావు, ఆది నారాయణ, వెంకటేష్, ఉపేందర్, రవి, రాము, సంధ్య, అరుణ, జయపాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమించిన భూమికి ట్రెంచ్ కొట్టించిన తహసిల్దార్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

తహసిల్దార్ ముజాహద్ ఆదేశాల ప్రకారం బాస్కర్ నగర్‌లో గల ప్రభుత్వ భూమి అయిన సర్వే నెంబర్ 262లో సుమారు 7 ఎకరాల భూమి చుట్టూ రెవెన్యూ సిబ్బంది ట్రెంచ్ కొట్టించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ముజాహిద్ మాట్లాడుతూ .. ఈ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.